# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

**శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా**

ఫోన్ (0863) 2293645, 2293862, 2293280, 2293206, 9299656267

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

సంపాదక వర్గము

డి.జె. బాలకృష్ణ లాల్

డా॥ఎస్. రామతారక పరబ్రహ్మ శాస్త్రి

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సంపుటి 36 సంచిక 3

పేజీలు 40

నవంబర్ 2016

**5సం॥ల చందా రూ. 250**

**2సం॥ల చందా రూ. 120**

**సంవత్సర చందా రూ. 60**

**విడిప్రతి వెల...... రూ. 5**

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్, A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా

మేనేజరు

సమర్థ సద్గురు మాగజైన్

శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు

గుంటూరు జిల్లా

printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL

**ఈ సంచికలో ............................ ....... పేజీ**

భద్రవాక్యం ........ 2
శ్రీబాబూజీ ఉవాచ........ 3
అమ్మమాట........ 6
గురు ఆరాధన ........ 8
ఆబ్రహ్మకీట జననీ ........ 9
తప్పులెన్నువారు ........ 10
ప్రత్యక్షంగా పరమాత్మను దర్శించే ఉపాయం........ 11
చిదంబరేశ్వరుడి ఆజ్ఞ ........ 13
మధుర కవి గురుభక్తి ........ 15
నిర్మాణాత్మకమైన భావనచే మానసిక శక్తి ........ 16
ప్రకృతి - పురుషుడు ........ 17
కర్మలు-వివరణ ........ 19
యోగవాశిష్ఠము ........ 21
ధర్మభేరి ........ 23
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు........ 25
పరిప్రశ్న ........ 26
డాంబికుడు ........ 28
అనిరుద్ధునిపై గణపతి విజయం ........ 29
శ్రీకృష్ణకర్ణామృతము........ 31
దేవుడు - దర్జీ ........ 33
శ్రీబాబూజీ మహరాజ్‌వారి పుణ్యారాధన కార్యక్రమాలు 34
జమదగ్నిమహర్షి ........ 35
సమర్థ సద్గురునాధుని దివ్య చరిత్ర...... 37
విష్ణు కథలు- సూరదాస్ ........ 39

# భద్రవాక్యం

- పరాశర ప్రసాద్

న కర్మణా న ప్రజయా ధనేన త్యాగే నైకేన అమృతత్వ మానశుః ।
పరేణ నాకం నిహితం గుహాయాం ।విభ్రాజతే యద్యతయో విశంతి ॥
(కైవల్యోపనిషత్ - 3శ్లో॥)

లౌకిక ప్రపంచంలో విజయం సాధించి ఆనందం పొందాలంటే తగు ప్రయత్నముగాని, ఇతరుల సహాయంగాని, ధనముచేతగాని సాధ్య పడవచ్చు.

విషయప్రపంచంలో ప్రయత్నం ద్వారా (కర్మణా), ఇతరుల సహాయం (ప్రజయా), ధనము వలన (ధనేన) లభ్యమయ్యేది ఏదైనా ఆత్మజ్ఞానముగాని, ఆత్మానందాన్నిగాని పొందటానికి తోడ్పడవు అనేది చాల స్పష్టము.

లౌకిక ప్రపంచంలో ఇంద్రియాల ద్వారా విషయాదులు, మనస్సు ద్వారా రాగద్వేషాది భావాలు, బుద్ధి ద్వారా ఆలోచనలను పెంచుకోవచ్చు. కాని బ్రహ్మతత్త్వము విషయము కాదు, భావన కాదు, ఆలోచన అసలే కాదు. కాబట్టి మనో బుద్ధి ఇంద్రియాలకు అతీతమైనది. కాబట్టి దృశ్య ప్రపంచానికి ఆవలనున్న పరతత్వాన్ని గ్రహించాలంటే, ఇంద్రియ మనో బుద్ధులను అధిగమించాలి. అంటే త్యాగము చేయాలి.

ఆత్మా అతీత స్థితి అమృతత్త్వ స్థితి మనం గాఢ సుషుప్తిలో పొందే అభావస్థితి కేవలం దుఃఖరహిత స్థితియేగాని ఆనంద స్థితికాదు. అందువలన అమృతత్వ స్థితి అనేది దుఃఖరహితస్థితిని మించిన ఆనంద స్థితి. అదే పరేణనాకం అంటే.

అట్టి ఆనంద స్థితిని అనుభవించటానికి ఆత్మకి స్థానమైన హృదయ కుహకంలో అన్వేషణ చేయాలి. దయ, కరుణ, ప్రేమతో నిండి ఉన్న హృదయ కుహరంలో ఉన్న ఆత్మవస్తువుని బుద్ధి గుర్తించటానికి తగిన పరివర్తన అవశ్యం. ఆ ప్రయత్నమే సాధన. పురుష ప్రయత్నంలో ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి యొక్క పాత్ర చాల ప్రాముఖ్యమైనదని గ్రహించాలి.

# శ్రీ బాబూజీ ఉవాచ - పరాశర ప్రసాద్

శ్రీ బాబూజీ మహరాజ్ భక్తుల సమక్షంలో శ్రీ హనుమాయమ్మ గారిని ఉద్దేశించి "నీవు ఎవరవు?" అని ప్రశ్నించారు, ఆవిడ సమాధానం చెబుతూ "అహం బ్రహ్మాస్మి" అన్నారు. వడాలి పిన్నిగారిని ఉద్దేశించి మాట్లాడుతూ "ఏమిటి పిన్నీ, గురువుగారు నేను బ్రహ్మను అంటున్నారు. మరి మీరెవరు?" అని అడిగారు. ఆవిడకూడా సమాధానం చెబుతూ "అహం బ్రహ్మాస్మి" అన్నారు. శ్రీ బాబూజీ మహరాజ్ ఇంకా మాట్లాడుతూ, "మీ ఇద్దరిలో ఎవరు బ్రహ్మో తేల్చుకోండి, అంతేకాదు మరి వీరంతా ఎవరోకూడా తేల్చి చెప్పండి. ఓహో! అయితే మీరిద్దరూ అహం బ్రహ్మాస్మి అని గుర్తించ గలిగారన్న మాట



అంటే తెలుసుకున్నవాడు ఒకడు ఉన్నట్లేకదా! అంతేకాదు నేను బ్రహ్మను అని అంటే బ్రహ్మవస్తువు కానిది కూడ ఉందన్నమాటేకదా! అప్పుడు అది అఖండ దృష్టి ఎలా అవుతుంది? ఆ భావన ఖండత్వమే కదా! తెలుసుకునేవాడు, తెలుసుకొనుట, తెలుసుకునేది అనే త్రిపుటి ఉన్నాయి కదా! పరిపూర్ణమైన వస్తువులో అటువంటి భేదభావం ఉండకూడదు. ఏ విధమైన భేదభావం ఉన్నా ఇంద్రియదృష్టి ఉన్నట్లే.

అహం బ్రహ్మాస్మి అనేది అనుభూతేగానీ భావంగానీ, ప్రకటన గానీ కాదు. భేదభావం లేనివాడు తాను ఆ పరబ్రహ్మ స్వరూపమే అని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటాడు. అతడే ధన్యుడు. అతడి జన్మ సార్థకం అవుతుంది. తాను బ్రతికి ఉండగానే మోక్షాన్ని పొందుతాడు" అన్నారు. శ్రీ బాబూజీ మహరాజ్ వడాలి పిన్నిగారిని ప్రశ్నిస్తూ "పిన్నీ దర్శించేది ఏది? దర్శింపబడేది ఏది?" అని అడిగారు. పిన్నిగారు సమాధానం చెప్తూ "దర్శించేది, దర్శింపబడేది అంతా ఒక్కటే" అన్నారు. శ్రీబాబు మళ్ళీ ప్రశ్నిస్తూ "అలా అంటే ఎలాగు? దర్శించేది ఉన్నప్పుడు దర్శింపబడేది ఉంటుందికదా! నువ్వూ, హనుమాయమ్మా ఇద్దరూ ఉన్నారా? లేరా?"అన్నారు. పిన్నిగారు సమాధానం చెబుతూ "అలా అనుకుంటే అది అజ్ఞానమే" అన్నారు. శ్రీ బాబూజీ మహరాజ్ ఇంకా మాట్లాడుతూ, "మనలో నేను అనే అహంకారం

ఉన్నంతవరకు దర్శింపచేసే రూప నామక్రియారహితమైన, గుణరహితమైన, శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలకు అతీతమైన నేను గుర్తించినవారే పరమహంస స్వరూపులు. వారికి ద్రష్ట, దర్శన, దృశ్యభావాలు లేవు. అంత ఎందుకు? నేను ఒక తెల్లకాగితం తెమ్మన్నాననుకోండి, మీరు తెచ్చిన తెల్లకాగితం పైన చిన్న చుక్క ఉందనుకోండి. అది తెల్లకాగితం అవుతుందా హనుమాయమ్మ గారు? అది కళంక రహితమైన తెల్లకాగితమని చెప్పగల్గుతారా? అని ప్రశ్నించారు. హనుమాయమ్మ గారు మాట్లాడుతూ "లేదు ఒక చిన్నచుక్క ఆ కాగితంపైన ఉన్నా అది కళంకమే. అది తెల్లకాగితము అనిపించుకోదు" అన్నారు.

శ్రీబాబూజీ మహరాజ్ మాట్లాడుతూ "చూశారా! అలాగే జ్ఞానికి ఏ రకమైన సంకల్పం ఉండకూడదు. ఏ ఒక్క సంకల్పము ఉన్నా అది పరిపూర్ణ జ్ఞానము అనిపించుకోదు. ఆఖరికి నాకు ఇంత తెలుసు అనే భావన కూడా ఉండకూడదు. జ్ఞాని ఎన్నడూ అహం బ్రహ్మాస్మి అని ప్రకటన చేయడే. అని చెబుతూ "జ్ఞాని అంటే ఎవరో మీరు చెప్పండి హనుమాయమ్మ గారూ!" అని అన్నారు. ఆవిడ సమాధానం చెబుతూ జ్ఞాని తన భావనలో దేహాత్మ, జీవాత్మ అనే దృష్టి తొలగిపోయి కేవలం పరమాత్మ భావనలోనే ఉంటాడు అని చెప్పారు. శ్రీ బాబూజీ మహరాజ్ మళ్లీ ప్రశ్నిస్తూ "జ్ఞానికి నేను పరమాత్మను అనే భావం ఉంటుందా? నేను పరమాత్మను, నేను బ్రహ్మను అని అనుకుంటే ఇతరులంతా కాదనేగా, తదాత్మ స్వరూపమేగాని భావన కాదుకదా, జ్ఞాని ఆత్మానుభూతిని పొందిన మహానుభావుడు, ఆయన సర్వశక్తి సంపన్నుడు. సర్వశక్తులూ ఆయన అధీనంలోనే ఉంటాయి. అంత ఎందుకు? పంచభూతాలు ఆయనకు లోబడి ఉంటాయి. జ్ఞానిని సర్వేశ్వరుడు, సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు అని చెప్పకోవటం సరికాదు. ఆయనకు ఈ శక్తి ఉంది. ఆశక్తిలేదు అని చెప్పగల్గుతారా? అన్ని శక్తులూ ఆయన సొంతం అన్నారు.

ఇంకా మాట్లాడుతూ "అటువంటి జ్ఞానిని మీరెవరైనా దర్శించారా? పోనీ దర్శించాలని ఉందా? అయినా అటువంటివారిని దర్శించినా గుర్తించలేరేమో! అని అన్నారు. శ్రీ హనుమాయమ్మ గారు మాట్లాడుతూ "అటువంటి మహాత్ముల దర్శన భాగ్యం కలిగే అదృష్టం లభించాలే కాని చూడాలని అందరికీ ఉంటుంది" అన్నారు. శ్రీ బాబూజీ

మహరాజ్ మాట్లాడుతూ, అటువంటి మహాత్ముని దర్శించడం వలన కలిగే ఫలితం ఏమిటండీ?" అని అడిగారు. శ్రీ హనుమాయమ్మగారు మాట్లాడుతూ "వారి దర్శనభాగ్యం చేతనే మానవులు జన్మ దుఃఖము, జరాదుఃఖము రహితమై శాశ్వతానందములో ఓలలాడుతారు" అని అన్నారు. శ్రీ బాబూజీ మహరాజ్ మాట్లాడుతూ "అంత గ్యారంటీనా?" అని అడిగి ఇంతకీ మీకు జన్మ ఉందంటారా, లేదా? ఆ విషయం చెప్పండి అన్నారు.

శ్రీ హనుమాయమ్మగారు మాట్లాడుతూ "ఇంత ప్రత్యక్షంగా మీరు మాకు లభ్యమైనపుడు ఇంక మాకు సందేహమెందుకండీ? మాకు జన్మ ఉన్నా మాకు జన్మరాహిత్యం ప్రసాదించడంకోసం మీరు అవతారం ఎత్తవలసిందే కదా! అందువలన మాకు జన్మలేకుండా మీరే చేసుకుంటారు అన్నారు. శ్రీ బాబూజీ మహరాజ్ మాట్లాడుతూ "నేను అంతటివాడినికాదు. పరమహంస స్వరూపులైన మహాత్ములనే స్మరించుకుంటూ వారి అనుగ్రహానికి పాత్రుడనయ్యేవాడినే కాని ఇంకేమీ కాదు" అని అన్నారు.

### *సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి*

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా నవంబరు 2016, డిసెంబరు 2016 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

నవంబరు 2016 : AS 1913, 4800, 6455, 6456, 6459, 6592, 6867, 7185,
AS 7187, 7188, 7189,7190, 7191.

డిసెంబరు 2016: AS 2990, 2991, 4091, 4953, 6373, 6467, 6473, 6982
AS 7104, 7193, 7196, 7197, 7201, 7202, 7203, 7204,
AS 7205

– మేనేజర్

# అమ్మ మాట

- జపమాల ప్రసాద

## అచంచల విశ్వాసమే సాధకుని విజయరహస్యం

'రసతి భజతి సోఽమృతో భవతి'

"సమస్త రసాది నాధుడైన శ్రీకృష్ణ భగవానుని గూర్చి గోపాల తాపినీ ఉపనిషత్తు పై విధంగా వర్ణించింది.

ఆ నటశేఖరుని లీలలు నవరస భరితములైనవి, అవి చేతనములకేగాక, జడములకు కూడా చైతన్యాన్ని కలిగించి నూతనోత్సాహంతో పరవళ్ళు తొక్కించగలిగాయి. కఠికరాతి హృదయాలను కరిగించి పరవశింపజేసినవి. ఎండిన మ్రోళ్ళను చిగురింపజేసి, మనోన్మేషంగా ఫలపుష్పాదులతో నింపినవి. వటపత్రసాయి అయిన ఆ లీలా బాలుని చిరుదరహాసం నుండి పొంగిపొరలి వెల్లువలై



ప్రవహించిన ఆనందామృత రసజలధిపైనే ఆ వటపత్రం తేలియాడుతున్నది. లోకాలన్నీ ఆ జలధి నుండియే ఉత్పన్నమవుతున్నాయి, తిరిగి అందులోనే లయించి పోతున్నాయి. అంతా రసమయమే.

మధురాతి మధురమైన కృష్ణనామాన్ని నిరంతర రసనేంద్రియం మీద అంటే జిహ్వపై, నిలుపుకుంటే దాని నుండి బ్రహ్మానందామృత రసం ఊటలూరుతూ వెల్లుబికి వస్తుందని, అలా ఆ అమృత రసాన్ని అనుభవించిన వాడు అమృతస్వరూపుడే అవుతాడు. ఇదే పై ఉపనిషత్తువాక్యంలోని భావం.

ఎండలో నడిచేవాడు నోటిలో ఉసిరికాయను పెట్టుకుంటే, ఆ రసం దాహశాంతిని కలిగిస్తుంది. అలాగే నిరంతరం కృష్ణ నామాన్ని నోట నిలుపుకున్న మానవునికి యింద్రియ తాపముల నుండి, మనస్తాపం నుండి శాంతి లభిస్తుంది. 'రసోవైసః' అని వేదం భగవానుని నిర్వచించినది. భగవానుడు రసస్వరూపుడు కనుకే ఆయన దివ్యనామస్మరణ వలన అంతటి అంతులేని ఆనందానుభూతి కలుగుతుంది.

'చిదేకరసరూపిణి' అని, 'రసజ్ఞ' అని, 'రసశేవధి' అని జగన్మాత సహస్ర నామాలలో అభివర్ణించబడింది. సృష్టి అంతటా నిత్యనూతనమై

కళకళలాడుతూ వెల్లివిరిసే చైతన్యమే అమ్మ స్వరూపం. రసానుభూతికి పరమావధియే అమ్మ. అమ్మ ఎవరు? పుం రూపా కృష్ణ విగ్రహా - పురుష రూపంలో అమ్మయే కృష్ణుడు.

రసమంటే ఏమిటి? మానవునిలో మహోన్నతమైన భావోద్దీప్తిని ఉత్తేజాన్ని కలిగించి, తనువును మరపింపజేసేది, మనస్సును లయింపజేసేది రసం. అలా తనువు మరచి మనస్సు లయించినప్పుడే మానవుడు తానెవరో తాను తెలుసుకుని తనకు తానై తానుగా ప్రకాశిస్తాడు. అదే ఆత్మానుభూతి. కృష్ నాశయతి యితి కృష్ణః కృష్ అంటే అజ్ఞానము, అజ్ఞానము నశింపజేసేవాడే కృష్ణుడు. గురు శబ్దంలో 'గు' అంటే అంధకారము లేదా అజ్ఞానము. 'రు' అంటే హరించేది. అజ్ఞానాంధకారమును హరింపజేసే వాడే 'గురువు'.

కనుక గురుదేవునికి, గీతాచార్యుడైన శ్రీకృష్ణ భగవానునికి భేదం లేదని, గురువు నందు అచంచల విశ్వాసం, గురువాక్యమును నిస్సంకోచంగా భక్తిశ్రద్ధలతో ఆచరించటం ఈ రెండు సూత్రములలోనే సాధకుని ఆధ్యాత్మిక విజయరహస్యం యిమిడి ఉన్నది" అని శ్రీమాతాజీ బోధించారు.



# గురు ఆరాధన

- పరాశర ప్రసాద్

'సర్వశరీరస్థ చైతన్య ప్రాపకో గురురుపాస్యః' - అని ఉపనిషత్తు స్పష్టంగా తెలియజేస్తోంది. సర్వ ప్రకృతికి ఆధారమైనవారు గురుమూర్తి. సముద్ర ప్రయాణంలో నావకు చుక్కానిలాగ, మానవ జీవితాలకి ఆధారమై తీర్చిదిద్ది శాంతిని, ఆనందాన్ని చేకూర్చి, అనుభవంతో కూడిన బోధామృతంతో శ్రవణ మనన నిదిధ్యాసలకు మార్గదర్శకుడు శ్రీసద్గురు మూర్తి. జీవులకు రాకడ పోకడ లేని స్థితిని ఎరుకపరచగల సమర్ధుడు. ప్రాపంచిక లౌకిక దృష్టి అంటే ఏమిటో తెలియజేసి, దాని నుండి దృష్టిని మరల్చి, జ్ఞానదృష్టిని శిష్యులలో స్థిరపరచగల పరమహంస గురుమూర్తి.

మోక్షానికి మార్గమైన నిత్యానిత్య వస్తువివేక విచారణని పెంపొందించి సర్వజగత్తు సుఖదుఃఖములు, రాగద్వేషాలు, అశాశ్వతమైన ధనధాన్యాలు, సంపద, భార్య పుత్రులు, బంధువులతో కూడినది పరిణామ సహితమైనది, వృద్ధక్షయాలతో కూడినది అనే భావాన్ని పెంపొందింపజేసి, ప్రాపంచిక భ్రాంతిని తొలగించి, మోక్షపథానికి దారి చూపగల సమర్థుడు గురుదేవుడు. అటువంటి మన సద్గురుమూర్తి ఆరాధన మహోత్సవాలను జరుపుకునే మనందరకి సద్గురుమూర్తి పుణ్యారాధన అంటే ఏమిటో అవగాహన కావాలి. మన సద్గురుమూర్తిని మనసా, వాచా, కర్మణా అర్చించుకునే సదవకాశాన్ని మనమంతా సద్వినియోగం చేసుకుందాము.

ఆరాధన అంటే పండ్లు, పుష్పాలు సమర్పించి, ఆడంబరాలతో కూడిన కార్యక్రమాలను నిర్వహించటం ఎంతమాత్రము కాదని ప్రతిసాధకుడూ గ్రహించాలి. ఆరాధన అంటే సద్గురుమూర్తి నిర్దేశించిన మార్గాన్ని అనుసరించటం అంటే సత్యమార్గాన్ని శోధించటం, సాధించటం ఆయన ముఖస్థగా వెలుబడిన బోధామృతాన్ని మననం చేసుకుంటూ ఆయన నిర్దేశించిన మార్గములోనే పయనిస్తున్నామా? అని ప్రశ్న వేసుకుని ఆ మార్గములో మన ప్రయాణాన్ని యీ క్షణం నుండైనా పయనిస్తే ఆయన సాధకుందరిని ఆనందాశ్రువులతో అభిషేకిస్తానని మనందరికి ఆయన అందజేసిన సందేశము ఎరుకలోనే ఉందని భావించవచ్చా? కాబట్టి సాధకులంతా సద్గురుమూర్తి పుణ్యారాధన మహోత్సవాలలో పాల్గొని ఆయన ఆశీస్సులను పొందెదము గాక!!

# ఆబ్రహ్మ కీట జననీ

- పాలూరి కాళీప్రసాద్ U.S.A

ఈ సృష్టిలో ఒక చిన్న చీమ మొదలు బ్రహ్మదేవుని వరకు మనం అందరమూ ఒక తల్లి బిడ్డలమే. ఆ తల్లే జగన్మాత. సృష్టిలోని ప్రతి జీవ జాతిలోనూ మాతృమూర్తి తన బిడ్డ తన సొంత కాళ్ళపై నిలబడే వరకు ఎప్పుడు ఏది కావాలో క్రమం తప్పకుండా అందజేస్తూ, అనుక్షణం కంటికి రెప్పలాగ తన సంతానాన్ని కాపాడుతూ వుంటుంది.



అయితే ఈ తల్లులకు ఎప్పుడైనా నిద్ర, ఏమరుపాటు కలుగుతాయేమో కానీ, ఆ జగన్మాత ఎప్పటికీ ఏ ఒక్క ప్రాణినీ నిర్లక్ష్యం చేయదు. అయితే తల్లి చిన్నపిల్లల సంరక్షణలో తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు పెద్ద పిల్లలకు శిక్షణ యిచ్చినట్లుగా ఆ జగన్మాత మానవులకు మిగిలిన జీవరాసులకు లేని బుద్ధిని ప్రసాదించింది.

కానీ మనం మాత్రం ఆ బుద్ధిని సృష్టి పోషణలో ఆ తల్లికి సహకరించటానికి ఎంత వరకు ఉపయోగిస్తున్నాం? మిగిలిన జీవరాసులను మన తోబుట్టువులాగా సాకటం మాట అటుంచి, మనలో మనమే జాతినీతి కులగోత్రాలనే, నామరూప గుణదోషాలనే అడ్డుగోడలు కట్టుకుని ఒకళ్ళ నొకళ్ళు చంపుకుంటున్నాము. మన అంతులేని ఆశలకు ప్రకృతి సమతౌల్యాన్ని బలి యిస్తున్నాము.

మరి తన సంతానమంతా ఇలా కలహించుకుంటూ, కాపాడ వలసిన అగ్రజులే తమ అనుజులను కాటేస్తూ ఉంటే ఆ అమ్మలగన్నయమ్మ మనస్సు ఎంతగా క్షోభిస్తుందో ఒక్కసారి ఆలోచించుకుంటే మనలో తప్పకుండా మార్పువస్తుంది.

# తప్పులెన్ను వారు................

- శ్రీఅరవిందోస్‌యాక్షన్ సౌజన్యంతో

అక్కడ పవిత్రమైన పూజ జరుగుతోంది. అందరూ మౌనంగా ఉండాలన్నదే అక్కడి నియమం! మాట్లాడితే భగవంతునికి అపచారం చేసినట్లే!!

ఒకడు తన ప్రక్కనే ఉన్న స్నేహితునితో మెల్లగా అంటున్నాడు యిలా ....................

''అనకూడదు గానీ, పూజారి మంత్రం తప్పులు చదువుతున్నాడు." ఆ స్నేహితుడు అతని వంక చురచురా చూసి "హుష్! నీ కెంత ధైర్యం ఇక్కడ మాట్లాడటానికి" అన్నాడు.

మూడవ వాడు తెలివిగా నవ్వుతూ రెండో వాడిని మందలిస్తూ "మరి నువ్వూ మాట్లాడావు కదా! అవునా!" అన్నాడు.

ఇప్పుడు నాల్గవ వాడు, మూడవ వాని వీపు చరుస్తూ జ్ఞానం బోధిస్తూ .... "అబ్బాయ్! మరి నీ మాటేమిటి? నీకేమైనా చెముడా? నీ మాటలు నీకు వినబడటం లేదా?"

ఐదవ వ్యక్తి నియమ భంగం చేసిన ఆ నాలుగురి వంకా అసహ్యంగా చూస్తూ "భగవంతుడా! రక్షించు! నేను ఒక్క మాటైనా మాట్లాడానా? ఓ పెద్దమనుష్యుల్లారా! నా మాదిరిగా మౌనంగా మీరు వుండలేరా?" అన్నాడు.

మనమూ - ప్రజలు, నాయకులు, బోధకులు - పూజకు హాజరైన ప్రేక్షకుల వంటి నియమ బద్ధులమే కదా! ఇతరుల దోషాలను చూడటంలో మనమందరమూ బుద్ధిమంతులమే! అయితే మనలోని దోషాలను పరిశీలించే లోదృష్టి ఏ ఒక్కరికీ లేదు!!

# ప్రత్యక్షంగా పరమాత్మను దర్శించే ఉపాయం!!

-జయదయాల్ జీ గోయందకా

అక్రూరుడు అభిమాన ప్రతిష్ఠలను వదిలిపెట్టి, భగవంతుని చరణ కమలములు పడిన (జాడలు పడిన) ధూళియందు పొర్లాడాడు. ఆయనకు పరమాత్మ యొక్క ప్రత్యక్ష దర్శనం లభించినది.

లోకపాలకులందరూ శ్రీకృష్ణుని విమల పాదరేణువులను సేవిస్తుంటారు. అక్రూరుడు గోష్ఠమున శ్రీకృష్ణుని చరణములను చూశాడు. అవి పద్మయవాంకుశాదులచే చిహ్నితములు. పృథ్వికి అలంకార రూపములు. అప్పుడా పాదపద్మ దర్శనముచే అక్రూరుడి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఆయన మనస్సున సంభ్రమము అంటే చాంచల్యము కలిగినది. ప్రేమ పారవశ్యముచే శరీరమున గగుర్పాటు కలిగింది. అశ్రుబిందువులచే నయనములు కప్పివేయ బడ్డాయి. అప్పుడు ఆయన రథము నుండి క్రిందకు దిగి, 'ఆహా! ఇవి నా ప్రభువు యొక్క పాదపద్మముల ముద్రలు పడిన ధూళిరేణువులు' అని వాటిపై పొర్లాడాడు.

దేహధారులు గురూపదేశమును అనుసరించి, దంభమును, భయమును, శోకమును విడిచిపెట్టాలి. పరమాత్ముని యొక్క దివ్యరూపమును దర్శించాలి. ఆయన గుణగణములను శ్రవణము చేయాలి. అక్రూరునివలె ఆ స్వామిని సేవిస్తే మనం కూడా తప్పక దైవానుగ్రహానికి పాత్రులం అవుతాము.

ఇంకా కొంత మంది భక్తుల జీవితాలను పరిశీలిద్దాం. గోపికల విశుద్ధ ప్రేమ భావన చూసి, ఉద్ధవుడు జ్ఞానమును, యోగాభిమానము త్యజించాడు. ఉద్ధవునివలె విహ్వలుడైన వానికి పరమాత్మ సాక్షాత్కారము తప్పక లభిస్తుంది.

రుక్మిణీదేవి శ్రీకృష్ణుని విరహమును ఒక్క క్షణమైననూ భరించ లేక ప్రళయముతో సమానముగా గడిపెడిది. ఆయన కొరకు ఆమె హృదయ విదారకంగా విలపించేది. అట్లా ఆ పరమాత్మ కొరకు పరితపిస్తే ఆయన ప్రత్యక్ష దర్శనమిస్తాడు.

మయూరధ్వజుడు మహాత్ముల ఆజ్ఞలను అమలుపరచటంలో

తత్పరుడు. సమయం వచ్చినప్పుడు ఆయన తన కుమారుని తలను ఖండించటానికి కూడా వెనుకాడలేదు. అట్టి ఆత్మసమర్పణ చేసుకునే భక్తులకు పరమాత్మ తప్పక దర్శనమిస్తాడు.

శ్రీనరసీ మెహతా సిగ్గును, అభిమానమును, గొప్పతనమును, భయమును వదలి, ఆ సర్వేశ్వరుని గుణములను గానం చేయటంలో నిమగ్నుడై ఉండేవాడు. అందువలనే పరమాత్మ ప్రత్యక్షదర్శనం పొందాడు.

భక్త ప్రహ్లాదుని వలె నవవిధ భక్తి రీతులలో పరీక్షలో ఉత్తీర్ణుడైన వానికి భగవత్సాక్షాత్కారం లభిస్తుంది.

పరమాత్ముడు కేవలం దర్శనమివ్వటమే కాక, ద్రౌపది, గజేంద్రుడు, శబరి, విదురుడు మొదలగు భక్తులు సమర్పించిన వస్తువులను ప్రేమతో స్వయంగా స్వీకరించాడు.

'నిర్మలబుద్ధితో, నిష్కామభావంతో, పరమభక్తునిచే సమర్పింప బడినద పత్రముగాని, పుష్పముగాని, ఫలమునుగాని, జలముగాని నేను ప్రత్యక్షముగా (స్వయంగా) ప్రీతితో స్వీకరిస్తాను' - అని భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మయే చెప్పాడు కదా!

కనుక సకల జీవులు పరమ ప్రీతితో, మిగుల ఉత్కంఠతతో ఆ దేవదేవుని దర్శించటానికి వ్యాకుల పొందాలి.



# చిదంబరేశ్వరుడి ఆజ్ఞ - రావి. శోభ

చిదంబరంలో ఉమాపతి శివాచార్య అనే పేరు గల జ్ఞాని ఒకడుండేవాడు. ఆయన కవి, పండితుడు కూడా. నిరంతరం అతీత స్థితిలో ఉంటూ వచ్చినందున జపతపాలు, పూజాపునస్కారాల వంటి సంప్రదాయబద్ధమైన క్రియల పట్ల ఆయన అంతగా శ్రద్ధ చూపేవాడు కాదు. ఆ కారణం వల్ల ఆయనపట్ల అక్కడి బ్రాహ్మణులు ఆగ్రహం వహించారు. శివాచార్య తమ గ్రామంలో నివసించరాదని, ఆ గ్రామంలోని దేవాలయానికి కూడా రాకూడదని శాసించారు.

అందువల్ల శివాచార్య ఆ గ్రామం వెలుపల మిట్ట ప్రదేశంలో చిన్న గుడిసె ఒకటి నిర్మించుకుని దానిలో నివసించసాగాడు. సాంబుడు అనే నిమ్నజాతివాడు ఒకడు ఆయనకు అండగా నిలబడి, కావలసిన వస్తువులన్నీ తెచ్చి యిచ్చేవాడు. ఒకరోడు సాంబుడు నెత్తిమీద కట్టెల మోపు పెట్టుకుని గుడిసెవైపు వస్తుండగా, దేవాలయం పూజారి వేషంలో పరమేశ్వరుడు ఎదురు వచ్చాడు. ఒక తాటాకుపై ఏదో వ్రాసి సాంబుడిచేతికిచ్చి, దాన్ని శివాచార్యకు ఇవ్వమన్నాడు. ఆ తరువాత పరమేశ్వరుడు అంతర్ధానమయ్యాడు.

ఆ ప్రకారం సాంబుడు దాన్ని శివాచార్యకివ్వగా, ఆయన దాన్ని చదివి హర్ష పులకాంకితుడయ్యాడు. 'చిదంబరేశ్వరుడు భక్తులకు భృత్యుడు' అని ఆ శ్లోకం మొదటిపాదంలో వ్రాయబడింది. కుల వివక్షతో పనిలేకుండా, ప్రజలు యావన్మంది ఆశ్చర్యపడేలాగ, సాంబుడికి దీక్ష ఇవ్వడం శివాచార్య కర్తవ్యమని పరమేశ్వరుడు ఆ శ్లోకం ద్వారా ఉద్బోధించాడు.

శివాచార్య దానిని చదివి ఆనందపరవశుడై, చిదంబరేశ్వరుడి ఆజ్ఞానుసారం సాంబుడికి సన్యాసదీక్షనిచ్చాడు. తరువాత నయన దీక్ష కూడా ఇచ్చాడు. ఆ వెంటనే సాంబుడు దివ్యజ్యోతిలో లీనమయ్యాడు. శివాచార్య మహదానంద భరితుడయ్యాడు. సాంబుడి విజ్ఞానమెట్టిదో అప్పుడు గాని ఆయనకు అవగతం కాలేదు.

శివాచార్య అంటే గిట్టనివారు ఈ సంఘటనను వక్రంగా చిత్రీకరించి, తమ పగను తీర్చుకోవటానికి ప్రయత్నించారు. సాంబుడు ఏదో స్వల్పమైన తప్పు చేసినందుకుగాను, ఆయనను శివాచార్య సజీవంగా తగలపెట్టాడని ఫిర్యాదు చేశారు.

సపరివారంగా రాజు కదలివచ్చాడు. శివాచార్య చిదంబరేశ్వరుడు పంపిన శ్లోకాన్ని రాజుకు చూపించాడు. ఆ తరువాత జరిగినదంతా రాజుకు వివరంగా చెప్పాడు. రాజు విస్తుపోయాడు. 'అయితే ముండ్ల పొదకు కూడా మోక్షం సంప్రాప్తింపజేయగలరా?' అని అడిగాడు. 'సందేహ మెందుకు ప్రభూ!' అన్నాడు శివాచార్య. ఆ పొదకు నయన దీక్ష యివ్వగానే అది దివ్యజ్యోతిలో లయించిపోయింది.

రాజుకు ఇదంతా ఏదో వింతగా, మాయగా తోచింది. "శివాచార్యా! మీకు చిదంబరుడు శ్లోకం వ్రాసి పంపించాడు అన్నారు కదా! మనం అక్కడికే వెళ్ళి అడుగుదామా?" అన్నాడు. తను దేవాలయం లోపలికి ప్రవేశించరాదనే ఆంక్ష గురించి ప్రస్తావించాడు శివాచార్య. తన వెంబడి వస్తున్నందు వలన ఫరవాలేదన్నాడు రాజు. పిమ్మట వారిద్దరూ నటరాజ స్వామి ఆలయం వైపు బయలుదేరారు.

ఆ వార్త తెలిసిన పండితులు, ప్రజలు ఆలయం వద్ద అంతా కలిసి గుమిగూడారు. శివాచార్యకు దైవసాన్నిధ్యంలో శిక్ష తప్పదని అతని విరోధులు ఆశతో ఎదురు చూడసాగారు.

ప్రభువు విచ్చేసిన సమయంలో పూజారులు చిదంబరుడికి హారతినిచ్చారు. నటరాజుకి ఇరువైపుల సాంబుడు, ముండ్లపొద ఆ హారతి వెలుగులో కనిపించాయి! పండితుల గుండెలు గుభిల్లు మన్నాయి!! భయకంపితులై శివాచార్య పాదాలపై పడి క్షమాభిక్షను అర్థించారు. తరువాత వారందరూ ఆయనను తిరిగి తమ గ్రామం లోపలికి సాదరంగా తీసుకువెళ్ళారు.

# మధురకవి గురుభక్తి

-సుషుమ్న ప్రసాద

ప్రబంధములను మధురస్వరముతో పాడటమేకాక, అముధనార్ తన గురుదేవుని కీర్తిస్తూ, ఎన్నో పద్యాలను రచించాడు. 108 పద్యాలతో కూడిన గ్రంథము వ్రాసి దానికి 'రామానుజనూత్రాంధది యని నామకరణం చేశాడు.108 పద్యాలను అంత్యాక్షరి రూపంలో, శ్రీరామానుజుని కీర్తిస్తూ వ్రాశాడు. (ఈ పద్య నియమేమిటంటే, మొదటి పద్యము యొక్క చివరి అక్షరము, రెండవ పద్యము యొక్క మొదటి అక్షరం అవుతుంది. అలాగే 108 పద్యాల రచన కొనసాగుతుంది.)

తరువాత ఆ ప్రబంధము రామానుజునకు అర్పించాడు. పొగడ్తల కెన్నడూ లొంగని స్వభావం రామానుజులవారిది. వారు అముధనార్ కవిని ఆ ప్రబంధమును శ్రీరంగనాథస్వామికి అర్పించి, ఆయన ఆశీస్సులను పొందమన్నారు. అముధనార్ ఆవిధంగానే చేసి భగవంతుని మెప్పించాడు.

ఒకరోజు దేవాలయంలో ఉత్సవ సందర్భమున ప్రబంధ పాశురములను సామూహికంగా పాడుతారు. ఆ సందర్భములో రామానుజులను దేవాలయపు ఉత్సవమునకు దూరంగా వుండమని ఆదేశించారు. అముధనారుని మాత్రం దధిప్రబంధమును పాడమని ఆదేశించారు. అప్పటి నుండి దేవాలయపు ఉత్సవాలలో ముందుగా పది పాశురములను మధురమూర్తి తన గురుదేవులైన నమ్మాళ్వారును కీర్తిస్తూ ప్రారంభమవుతుంది. తరువాత మిగిలిన ఆళ్వారులు ఆ పాశు రములను కీర్తిస్తారు. అముధనార్ 108 పదాయములను గానం చేయటంతో ముగిస్తుంది. క్రమేపి 108 పద్యాలను కూడా దివ్యప్రబంధంలో కలిపి, అది నాలాయిర (నాలుగువేల పద్యములు) దివ్యప్రబంధంగా ప్రసిద్ధికెక్కింది. భగవద్రామానుజులవారు ఆ గ్రంథమును మెచ్చుకొని దానికి 'ప్రసన్నగాయత్రి' అని పేరు పెట్టారు.

మధురకవి ఆళ్వారు కోవలోనే తిరువరం గాధు అముధానారు కూడా తన గురుదేవునికి పూర్తిగా అంకితమై ఆయనను సాక్షాత్తు రంగనాథ స్వామిగా ఆరాధించారు. అముధనారు గురుభక్తి అంత గొప్పది!!

# నిర్మాణాత్మకమైన భావనచే మానసిక శక్తి

- శ్రీ శివానంద

ఆకస్మిక భావనలను అంతమొందించాలి. ఒక విషయాన్ని ధ్యేయంగా తీసుకుని, దాని మీద భిన్నాభిప్రాయాలను భావించాలి. నీవు ఒక విషయాన్ని తీసుకుని మనస్సులో ఆలోచన చెయ్యి. మరొక దానిని లోనికి ప్రవేశించనీయకు. నీవు ఆలోచించే విషయం మీదనే మనస్సును లగ్నం చెయ్యి.

నీవు శ్రీ జగద్గురు శంకరాచార్య జీవితం, మరియు వారి ప్రబోధం గురించి ఆలోచిస్తున్నావనుకో. ఇప్పుడు వారి జన్మస్థానము, బాల్యము, ప్రవర్తన, రూపము, సద్గురు ఉపదేశములు, గ్రంథ రచనలు, వేదాంత శ్లోకములు, సిద్ధులు, దిగ్విజయము, వారి నాలుగు మఠములు, ప్రస్థాన త్రయమునకు వ్రాసిన వ్యాఖ్యానములు వాటిని భావించు.

పై వాటినన్నిటిని ఒకదాని తరువాత మరొకటి మరల మరల భావనచేస్తూ, వాటిని సింహావలోకనం చెయ్యి. దీని తరువాత మరొక మంచి విషయాన్ని తీసుకో. ఈ విధంగా చేయటం వలన నీవు నిర్మాణాత్మకమైన భావనను అభివృద్ధి చేసుకోగలుగుతావు. అప్పుడు నీ మానసిక భావనలు తీక్షణములై ప్రతిభావంతమవుతాయి. ఆ భావాలు నిర్మలంగా స్పష్టంగా ఉంటాయి.



# ప్రకృతి - పురుషుడు

- పాలూరి కాళీప్రసాద్ U.S.A

ప్రకృతి రెండు రకాలని భగవద్గీతలోని ఏడవ అధ్యాయంలో గీతాచార్యుడు చెప్పటం జరిగింది. అవి పరాప్రకృతి, అపరాప్రకృతి. ఈ పంచభూతాలు, వాటితో తయారైన కనపడే ప్రపంచమంతా, ఇంకా జీవులలో అంతర్గతంగా ఉండే, మనస్సు, బుద్ధి, అహంకారాలు ఇవి అపరాప్రకృతి అని, ఇక ప్రతి జీవిలోనూ కూటస్థ చైతన్య రూపంలో వుండే ఆత్మవస్తువు పరాప్రకృతి అని చెప్పబడింది.

అలాగే పురుషుడు మూడు రకాలని పదిహేనవ అధ్యాయంలో చెప్పబడింది. నిరంతరం పుడుతూ, పెరుగుతూ, చస్తూ పరిణామం చెందుతూ ఉండే ఈ కనబడే ప్రపంచమంతా క్షరపురుషుడని, ఈ జీవులలో కూటస్థ చైతన్యరూపంలో ఉండి, నాశనం లేని ఆత్మవస్తువు అక్షరపురుషుడని చెప్పబడింది. అయితే విశ్వమంతా నిండి ఉండి అవ్యయుడై ఈ లోకాలన్నిటినీ నిర్వహిస్తున్న తాను ఈ ఇద్దరు పురుషుల కంటే ఉత్తముడైన పురుషోత్తముడననీ గీతాచార్యుడు చెప్పటం జరిగింది.

ఇందులోని తత్త్వ రహస్యాన్ని శ్రీబాబూజీ మహరాజ్‌వారు చక్కని తేలికైన ఉదాహరణ ద్వారా వివరించారు. ఆకాశంలో చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. ఒక కుండలో నీరు ఉన్నదనుకోండి. ఆ నీటిలో చంద్రుని ప్రతిబింబం మనకు గోచరిస్తుంది. కుండలోని నీరు ఉన్నంతవరకు చంద్రుడు వేరుగా, ప్రతిబింబం వేరుగా కనిపిస్తాయి. అదే నీరు తీసివేశామనుకోండి, ఆ ప్రతిబింబం చంద్రబింబంలో లయించిపోతుంది.

ఇక్కడ ఆ కుండ మన శరీరం. ఇక నీరేమో మనస్సు. చంద్రుడు పరమాత్మ. నీటిలో కనిపించే చంద్రుని ప్రతిబింబం జీవాత్మ. ఇక్కడ శరీరం నీరు. మనస్సు, అపరాప్రకృతి, లేదా క్షరపురుషుడు. అలాగే ఆత్మ, పరాప్రకృతి, లేదా అక్షరపురుషుడు. ఇక పరమాత్మ పురుషోత్తముడు.

కుండలో నీరు ఉన్నంతవరకూ బింబ, ప్రతిబింబాలు వేరువేరుగా కనబడినట్లు, మనకు మనస్సు ఉన్నంతవరకూ జీవాత్మ, పరమాత్మలు వేరువేరుగా కనబడతారు. ఎప్పుడైతే మనస్సు లయం అయిపోతుందో, అప్పుడు శరీరం అలాగే ఉన్నా, జీవాత్మ పరమాత్మలో లయించిపోతుంది.

అదే జీవన్ముక్త స్థితి. శ్రీ గురుదేవులు ఎప్పుడూ "ముక్తి అంటే బ్రతికి వుండగానే అనుభవించాలి కానీ, చనిపోయాక వచ్చేది ఏమీ ఉండదు. ఎత్తిపోతలే!" అని చెబుతూ ఉండేవారు.

అయితే ఈ మనస్సు ఎలా లేకుండా పోతుంది అంటే మనలో సంకల్పాలు లేకుండాపోతే ఇక మనస్సుకు ఉనికి లేదు. అలా సంకల్పాలు లేకుండా పోవటానికే మనం చేసే సాధన.

## నిజమైన ఆధారం నామస్మరణ

రాత్రింబగళ్ళు శ్రీరామ నామామృతం, శ్రీకృష్ణనామామృతం, శ్రీశివ నామామృతం ఏదైనా ఒకటి త్రాగుతూనే ఉండాలి. శ్రీ భగవన్నామ అమృత పానం అందరికీ కూడా పరలోకంలో ఉపయోగ పడుతుంది. ఇదే చిట్టచివరిదైన సహాయకారియైన మార్గం.

కలియుగంలో కేవలం నామస్మరణే ఆధారం. మాటిమాటికి నామస్మరణ చేస్తూ సంసార సాగారాన్ని దాటవచ్చు.

పరలోకంలో కలిగే బాధలను సంస్కరించుకోవటానికి, లేదా తప్పించుకోవటానికి శుద్ధచిత్తం కలిగి, శ్రద్ధా పూర్వకంగా శ్రీహరిని కీర్తించటం అత్యంతావశ్యకం.

మనిషికి చేతనైనంత వరకు ధ్యానం కానీ, జపం కానీ, కీర్తనం కానీ చేస్తూనే వుండటం మంచిది. ధార్మిక పుస్తకాలను అధ్యయనం చేయటం, ఆ విష.యాలను మననంచేయటం, సత్య స్వరూపులైన, పూజ్యులైన మహాత్ముల సత్సంగంలో అధికాధికమైన సమయాన్ని గడపడం ఉత్తమం. సనాతన ధర్మాన్ని, మరియు భగవన్నామ ప్రచారం చేస్తున్న సత్సాహిత్య గ్రంథాలను చదవడం, మరియు ప్రచారం చేయడం కూడా ముఖ్యమే. అలా చేస్తే మనం పరలోకంలో ఉత్తమస్థానాన్ని పొందవచ్చు.

(పరలోకం - పునర్జన్మ సంఘటనల నుండి.)

# కర్మలు - వివరణ

- పరాశర ప్రసాద్

మానవుడు ప్రవృత్తి, నివృత్తి కొరకు నిర్వహించే క్రియలే కర్మలుగా వ్యవహరింప బడతాయి. కొన్ని క్రియలు ఉదాసీన క్రియలుగా పిలువ బడతాయి. ఆ క్రియలు వేదమునందు విధింపబడినవి మరియు నిషేధింపబడిన క్రియలకు భిన్నంగా నిర్వహింపబడే క్రియలు. అవి కర్మలుగా పరిగణింప బడవు. దేహేంద్రియాదులు సహజంగా చేపట్టే క్రియలన్ని కర్మలు కావు. ఇంద్రియాలు మనస్సు యొక్క ఆధీనంలో నిర్వహించే క్రియలన్నీ కర్మలే సుమా. ఆ కర్మలలో సుకృత, దుష్కృత కర్మలు రెండు రకాలుగా వుంటాయి.

కర్మలు ప్రధానంగా రెండు విధములు. పురుషుని ప్రవృత్తి కొరకు వేదమునందు విధింపబడిన కర్మలు విహితకర్మలు. వేదములో కొన్ని కర్మలు నిషేధింపబడినవి. అవి నిషిద్ధ కర్మలుగా పిలువబడతాయి.

విహిత కర్మలు నాలుగు రకాలుగా ఉన్నాయి. 1. నిత్యకర్మలు, 2. నైమిత్తిక కర్మలు, 3. కామ్యకర్మలు, 4. ప్రాయశ్చిత్త కర్మలు.

నిత్యకర్మలు అంటే మానవుడు తప్పనిసరిగా చేయవలసి వుంటుంది. అవి అర్చన, ఉపాసన, పారాయణ, ధ్యానము మొదలైనవి. ఇవి సాధకులకు ఎంతో అవశ్యము. నిత్యకర్మల ద్వారా మానవులు పుణ్యఫలాన్ని సంప్రాప్తింప చేసుకుంటారు. అవి నిర్వహించకుంటే పాపఫలము తప్పదేమో కదా!

నైమిత్తక కర్మలు అంటే కొన్ని ప్రత్యేకమైన కార్యముల కొరకు నిర్దేశింపబడినవి. ఉదాహరణకు గ్రహణకాలమందు చేసేవి, పుష్కర స్నానాలు, వృద్ధాశ్రమాలలో చేసే సేవలు మొదలైనవి.

కామ్యకర్మలు అంటే మానవుడు ఫలితాన్ని ఆశించి చేసే క్రియలు. యజ్ఞయాగాదులు, హెూమాలు, జపాలు, పారాయణలు, గ్రహదోషాలు కోసం నిర్వహించే క్రియలు ఏదో ఫలితాన్ని ఆశించి చేసేవే కాబట్టి అవి కామ్యకర్మలే.

మానవుడు తాను విధిగా చేయవలసిన క్రియలను మరచి పోవటం వలన కాని, లేక చేయవలసిన క్రియ జ్ఞప్తికి వచ్చినను అశ్రద్ధ లేక నిర్లక్ష్య భావనతో ఆ క్రియ నిర్వహింపబడకపోతే ఆ పాప పరిహారంగా

శాస్త్రంలో నిర్దేశించిన విధంగా క్రియను నిర్వహించటాన్ని ప్రాయశ్చిత్త కర్మగా పరిగణింప బడుతోంది. ఏ క్రియలు వేదములో నిషేధింపబడినవో అవి నిషిద్ధ కర్మలు.

మోక్షమే ధ్యేయం గల సాధకుడు కామ్యకర్మలు ఆచరించరాదు. ఫలము ఆశించి చేసే కామ్యకర్మలు సాధకుని నిరపేక్ష భావనకు అవరోధంగా ఉండవచ్చు. నిషిద్ధ కర్మలకు కూడా సాధకుడు దూరంగా వుండాలి. అవి పాపఫలితాన్ని సంక్రమింపజేస్తాయి.

అంతేకాదు సద్గురుదేవులు సాధకులను హెచ్చరిస్తూ "దేహము, ఇంద్రియాలు, నిర్వహించే క్రియలు కర్మగా పరిగణింపబడదు. కాని మనస్సు యొక్క ఆధీనంలో ఇంద్రియాలు చేసే క్రియలు కర్మలే సుమా" అనేవారు. అంతేకాదు మనస్సు ప్రమేయం లేకుండా ఇంద్రియాలు చేసే క్రియలని కర్మలో అకర్మగా వర్ణించేవారు. అలాగే ఇంద్రియాలు క్రియ చేయకపోయినా, మనస్సు ద్వారా చేసే భావనలన్నీ అకర్మలో కర్మ" అని బోధించేవారు శ్రీగురుదేవులు.



# యోగవాశిష్ఠము

(గత సంచిక తరువాయి) - సుషుమ్నా ప్రసాద

## భాసుడు, విలాసుల కథ

రామచంద్రుడు మరల యిలా సంభాషించాడు, "పూజ్య గురుదేవా! మీరు యోగ మార్గము ద్వారా మనసును, ప్రాణాన్ని యెలా నిగ్రహించాలో చెప్పారు. అలాగే ఆత్మ జ్ఞానము లేక బ్రహ్మ జ్ఞానము ద్వారా మనసునెలా అదుపులో పెట్టకోవచ్చునో తెలియజేయ వలసినది ప్రార్థిస్తున్నాను.



వశిష్ఠుడిలా సమాధానము చెప్పారు "ఆది, మధ్యాంతము లేకుండ బ్రహ్మము సర్వే, సర్వత్రా వ్యాపించి వున్నాడన్న ప్రగాఢ విశ్వాసమే సత్యమైన లేక సంపూర్ణమైన జ్ఞానము. బ్రహ్మము యీ విశ్వమంతా వ్యాపించివున్నది, వాస్తవంగా ఆత్మ స్వభావమే ప్రపంచ స్వభావము ఈ విశ్వములో గోచరించే వివిధమైన వస్తువుల యొక్క శక్తి, ఆత్మ శక్తి మాత్రమే యన్న అభిప్రాయమే, ఆత్మ సాక్షాత్కారము. అజ్ఞానము వలనే మనకు పుట్టుక బాధ సంభవిస్తున్నవి. దృష్టి దోషము వలన చీకటిలో తాడును చూచి, పామని భ్రమిస్తాడు. కాని కాంతిలో సవ్యముగా చూచినప్పడు, తన తప్పిదాన్ని తెలుసుకొని అది పాము కాదు, తాడని గ్రహిస్తాడు, అలాగే సంపూర్ణ జ్ఞానము వలన, బ్రహ్మము తప్ప మరొకటి లేదని గ్రహిస్తాడు."

బ్రహ్మ జ్ఞానమే మనిషిని లోపరహితం చేసి, సంపూర్ణత్వమును ప్రసాదిస్తుంది, సర్వమును బ్రహ్మమనేదే తత్త్వజ్ఞానము, ఈ విశ్వమంతా బ్రహ్మము మాత్రమేనన్న ధృఢమైన జ్ఞాన దృష్టిని, పూర్ణత్వ స్థితి అంటారు. ఈ విశ్వమంతా బ్రహ్మము తప్పమరేమి లేదనే ఆరూఢ జ్ఞానమున్నప్పడు, వునికి వున్నది, లేదు. ఆధారమన్నది లేదు. బంధము, స్వేచ్ఛ అన్న ప్రసక్తి లేదు;

ఎటుచూచినా, ఆత్మ తప్ప మరేమి గోచరించదు. భిన్నత్వములోని యేకత్వమును తెలుసుకొని, ఆత్మ సాక్షాత్కారమును పొందు, అప్పడు వృక్షాలు, పర్వతాలు, సముద్రాలు, నదులు, కుండలు, వస్త్రాలనే భిన్న భావము దృశ్యమవుతుంది వాటితోపాటు, అన్ని సంకల్పాలు కూడ అంతర్ధానమవుతాయి.

"బ్రహ్మమొక్కటే, పరబ్రహ్మమొక్కటే" సంపూర్ణమైన, ధృడమైన దృక్పథము గల వ్యక్తికి వొక చెక్కముక్కకు, రాతికి, వస్త్రాలకు మధ్య వ్యత్యాసమేమి గోచరించదు అలాంటప్పడు, పనికి మాలిన వ్యత్యాసములపై, మక్కువెందుకు? మొదటి నుండి, చివరి వరకు వునికి కలిగి, నాశరహిత పదార్థము బ్రహ్మము మాత్రమేనని తెలుసుకో, ఆ బ్రహ్మము ఆత్మ యేయని తెలుసుకో. చిదాభాసలేక ప్రతిబింబించే తెలిసి లేక జీవాత్మ సమస్త వస్తువులు అంతిమంగా బ్రహ్మములోనే లయమవుతాయి.

"కమలలోచనుడవైన ఓ రామచంద్రా నీవు బ్రహ్మానందములోనే విశ్రమించు, సముద్రములోని నీరు నురగలా, బుడగల్లా, నీటి బిందువుల్లా, అలల్లా యెలా గోచరిస్తుందో, అలా మనసు ద్వారా బ్రహ్మము నామ, రూపాలతో గోచరిస్తున్నది. ఎవరైతే సత్య మార్గములో నడుస్తూ నిత్యమాత్మ విచారణ చేస్తాడో, అట్టి వ్యక్తి ప్రాపంచిక సుఖము ప్రాపంచిక సుఖములనే వుచ్చులో బంధితుడు కాడు. అట్టి వ్యక్తి యెప్పడూ ప్రాపంచిక ఆకర్షణ, లేక యింద్రియ సుఖాలనే వుచ్చులో చిక్కుకొని బానిసకాడు. ఆ వ్యక్తి పెనుగాలులు వచ్చినా చలించని శిలలా వుంటాడు. ఎవరైతే చాలా క్లిష్టతరమైన పరిస్థితులలో, విరుద్ధమైన వాతావరణంలో కూడ కించిత్తైనా చలించకుండా, చికాకుపడకుండా వుంటారో, వారే మోక్షమును పొందిన వారు. అట్టి వారే శాశ్వత శాంతియనే సామ్రాజ్యములో వుండటానికర్హులు, వారే ఆత్మ సాక్షాత్కారమును పొందుతారు."

- సశేషం

# ధర్మభేరి

- రమావతి

గౌతమ బుద్ధుడు తాను సంపాదించిన జ్ఞానాన్ని దేశదేశాలకూ ఉపదేశిస్తూ బయలుదేరాడు. ఆయన వెంట అసంఖ్యాకమైన శిష్యులు కూడా ఉన్నారు. వారిలో ఆనందుడనే శిష్యుణ్ణి పిలిచి, "ఆనందా! మనం వివిధ దేశాలలో ప్రయాణం చేస్తున్నాము. ఎక్కడ పరమ త్యాగం కనిపిస్తుందో, అక్కడ మన ధర్మభేరిని మ్రోగించాలి. ఈ భేరిని నీ వద్ద ఉంచుకో" అన్నాడు. గురువు ఆజ్ఞను శిరసావహించి, ఆనందుడు ఆ భేరిని వెంటబెట్టుకుని ప్రయాణం సాగించాడు.

ఇంతలో మగధ రాజ్యం వచ్చింది. దానికి అధిపతి బింబిసార మహారాజు. ఆయన గౌతమబుద్ధుడు తన రాజ్యానికి విచ్చేశారని వినగానే పరమ ఆనందంతో ప్రజలందరికీ కానుకలతో వెళ్ళి ఆయనను పూజించ మని దండోరా వేయించాడు.

గౌతమబుద్ధుడు రాజధానిలోకి ప్రవేశించాడు. బింబిసారుడు బుద్ధభగవానుని నివాసం కోసం పెద్ద భవంతిని ఏర్పరచాడు. ఆ భవనమంతా రత్నాలతో నిండి ఉన్నది. అతని శిష్యుల సేవకోసం వందలాది పరిచారకులను నియమించాడు. గౌతముడు ఇవన్నీ చూసి చిరునవ్వు నవ్వాడు.

బుద్ధుడు మగధకు వచ్చాడనే వార్తను విని ఆయన దర్శనం కోసం ప్రజలంతా కట్నాలు, కానుకలు తీసుకుని తండోపతండాలుగా వచ్చారు. వారందరికీ దర్శనమిచ్చి బుద్ధ భగవానుడు వారు సమర్పించిన కానుకలను  చూసి చిరునవ్వు నవ్వాడు. కొందరు సామంతరాజులు గుఱ్ఱాలు, ఏనుగులు, రథాలు బుద్ధుడికి కానుకలుగా సమర్పించారు. బింబిసారుడు తన ధనాగారం లోని మొత్తం ధనాన్ని బండ్లమీద కెక్కించి, "భగవాన్! ఈ ధనమంతా మీది. దీనిని మీరు స్వీకరించి, దీనిని మత ప్రచారానికై వినియోగించండి" అన్నాడు. బుద్ధభగవానుడు దానిని చిరునవ్వుతో స్వీకరించాడు.

మగధలోని కామందకుడనే మరొక సామంతరాజు వచ్చి, "భగవాన్! నా సామంత రాజ్యాన్ని మీకు సమర్పిస్తున్నాను. ఇక నా రాజ్యం బౌద్ధ రాజ్యమే. నన్ను మీ శిష్యునిగా స్వీకరించి అనుగ్రహించండి" అని

వేడుకున్నాడు. బుద్ధుడు అతని కోరికను మన్నించి, చిరునవ్వుతో అతని తల నిమిరి తన శిష్యునిగా స్వీకరించాడు.

మగధలో శాకల్య అనే ఒక ముసలి అవ్వ ఉంది. ఆమె దిక్కూ మొక్కూ లేనిది. బిచ్చమెత్తుకుని జీవిస్తుంది. బుద్ధుడు వచ్చాడన్న వార్తను విని ఆమె మనస్సు ఆనందంతో పొంగిపోయి దర్శనార్థం బయలుదేరింది. ఎంతో మంది రారాజులు, సామంతరాజులు, ప్రజలందరితో ఆ రోడ్లు అన్నీ రద్దీ అయిపోయి ఈ ముసలి అవ్వ శాకల్య నడవటానికి కూడా చోటు లేకుండా పోయింది. అయినా సరే పట్టుదలతో రాత్రివేళ ప్రయాణం సాగించి మొత్తానికి రాజభవనం చేరుకున్నది. అయితే వయోభారం చేత, అధిక శ్రమకు గురి అవ్వడం వలన సరిగా బుద్ధుడున్న భవనం ముందుకు చేరేసరికి కళ్ళు తిరిగి పడి పోయింది. ఒక భక్తుడు బుద్ధుని దర్శనం కోసం ఒక బండి నిండా దానిమ్మ పండ్లు తీసుకుని వస్తూ దారిలో స్పృహతప్పి పడిన శాకల్యను చూసి జాలిపడి ఒకపండు తీసి ఆమెకిచ్చి, "ఇది తిని నీ ప్రాణాలు నిలుపుకో" అని చెప్పి వెళ్ళిపోయాడు.

తెల్లవారింది. శాకల్య మెల్లగా లేచి చూసి, అక్కడ ఎందరో రాజులు అనేకానేక కానుకలతో వేచివున్నారు. "నేను పేదదాన్ని. ఈ పండు కాస్త నేనే తినివేస్తే ఇక ఆ భగవంతుడికి నేను ఏం ఇవ్వగలను?" అని ఆలోచించి, ఆ పండు చేతిలో గట్టిగా పట్టుకుని, పట్టుదలతో లోపలికి వెళ్ళాలని ప్రయత్నించగా, జనం రద్దీలో పడి తొక్కిసలాటలో శాకల్య క్రిందపడిపోయి తలకు గాయమై రక్తం చిమ్మింది.

లోపల భవనంలో బుద్ధుడికి పద్మాలతో పూజ జరుగుతోంది. బుద్ధ భగవానుడు ఒక్కసారిగా కళ్ళు తెరిచి, లేచి నిలబడి, బయట నా దర్శనం కోసం ఒక అవ్వ వేచి ఉన్నది తీసుకురమ్మనమని ఆజ్ఞాపించాడు. తక్షణం ఆనందుడు ఆమెను లోపలికి ఎత్తుకుతీసుకు వచ్చాడు. బుద్ధుడు తన పంచె చింపి, ఆమె తలకు కట్టుకట్టి తన ఒడిలో పడుకోబెట్టుకున్నాడు. అవ్వ కళ్ళు తెరిచి చూసి, ఆనందంతో బుద్ధభగవానునికి తాను తెచ్చిన దానిమ్మపండును బహూకరిస్తూ "భగవాన్! అనాథను ఇంతకన్న నీకేమీ ఇవ్వలేను నేను ......" అంటూ ఆయన ఒడిలోనే తన ప్రాణాలను వదిలింది. శాకల్య చనిపోయింది. బుద్ధుని నేత్రాలు అశ్రుమయమయ్యాయి! వెంటనే "ఆనందా! ధర్మభేరిని మ్రోగించు!!" అని ఆజ్ఞాపించాడు.

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**నవంబర్ 2016**

02 బుధవారం -కార్తీక శుద్ధ తదియ నుండి 10 గురువారం ఏకాదశి వరకు ప్రతిరోజూ ఉదయం శ్రీరామలింగేశ్వరస్వామివారికి పంచామృతాలు, నవరసాలతో ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చన.

03 గురు : నాగుల చవితి.

11 శుక్ర : క్షీరాబిద్ధి ద్వాదశి - శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

12 శని : శని త్రయోదశి

14 సోమ : గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన, సాయంత్రం 6గం.లకు జ్వాలాతోరణం, శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఊరేగింపు. చాతుర్మాస్య దీక్షా విరమణ.

17 నుండి 24వరకు శ్రీగురుదేవుల పుణ్యఆరాధనా మహోత్సవాలు.

23 బుధ : శ్రీ గురు దశమి, సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ.

24 గురు : బృందావనంలో శ్రీసద్గురుదేవులకు మహాభిషేకం, సద్గురు మండలదీక్షా పరిసమాప్తి, సప్తాహ విరమణ, సద్గురుమూర్తి నగరోత్సవం.

27 ఆది : మాస శివరాత్రి, పావులూరు శాఖలో ఏకాహం.

29 మంగ : అమావాస్య.

డిశంబర్ 2016

05 సోమ : సుబ్రహ్మణ్య షష్ఠి

10 శని : గీతా జయంతి - ఉదయం 9॥ గంలకు శ్రీమద్భగవద్గీత పారాయణ.

13 మంగ : పౌర్ణమి, శ్రీ సద్గురు పాద పూజ. శ్రీదత్తాత్రేయ జయంతి.

16 శుక్రవారం నుండి ధనుర్మాస ప్రారంభం.

25 ఆది : క్రిస్మస్ - శ్రీసద్గురుపాదపూజ.

27 మంగ : మాస శివరాత్రి. , పావులూరు శాఖలో ఏకాహం

29 గురు : అమావాస్య.

# పరిప్రశ్న

- పరాశర ప్రసాద్



"ఎవరు సన్యాసి? కాషాయములు ధరించినవాడా? ముండిత శిరస్సు కలవాడా? మెడలో రుద్రాక్షమాలలు ధరించినవాడా? నుదుట విభూతి రేఖలు అలంకరించుకున్నవాడా? లేదా అప్పుల బాధ నుంచి తప్పించుకోవటానికి భార్యా బిడ్డలను త్యజించి, క్షేత్ర దర్శనాలను చేసుకుంటూ భిక్షమెత్తుకుంటూ జీవించేవాడా? ఎన్నడూ కాదు. వాడికి శాంతి ఎక్కడిది? భౌతికంగా సంసారానికి దూరం అయినా మనస్సులో నుంచి సంసారం అదృశ్యం అయిందా? అనుక్షణం భార్యాబిడ్డలు తన దృష్టిలోకి రాకుండా ఉంటారా? ఉదర పోషణ జరగాలి కదా! అనుదినం ఎవరు సహాయం చేస్తారా? అని ఎదురు చూసే దుర్భర జీవితం కన్నా, గృహస్థాశ్రమంలో లభ్యమైనదానితో జీవితం వెళ్ళబుచ్చుకున్నవాడు ధన్యుడు" అన్నారు గురుదేవులు.

తన స్వస్వరూపాన్ని గ్రహించటానికి తగిన లక్షణము కలిగిన దేహాన్ని ఇంద్రియాలను భగవానుడు ప్రసాదించినా మనస్సు, బుద్ధిని బహిర్ముఖం చేసి దానికి భిన్నంగా మాయా కల్పితమైన లేనిదానిని వున్నదానిగా కల్పించుకుని జీవిస్తున్నాడు. మనస్సుకి బుద్ధికి స్థూలంగా గోచరమయ్యే విషయాత్మకమైన జగత్తును సత్యమనే చింతన చేసి, రాగద్వేషాలకు లోనై, చివరికి వట్టిచేతులతో మట్టిపాలౌతున్నాడు మానవుడు.

తన దేహేంద్రియాలతో దేశ, కాల, వస్తు, వ్యక్తులచేత పరిమితం కానిది ఏదో, దానిని భావనచేయాలి. ధారణ చేయాలి. అదే మానవుని ధర్మం. మిగిలినవన్నీ మనస్సు అనే మాయ చేత కల్పింపబడినవే. ఈ కల్పిత ధర్మాలన్నీ త్యజించాలంటే, నేను నాది

అనే మమత్వాన్ని వీడాలి. అది సాధ్యమా? నేను కర్తను, భోక్తను అనే భావన త్యజిస్తే అహంకారము రహితం అవుతుంది. భగవద్గీత ఉపదేశించిన 'సర్వధర్మాన్ పరిత్యజ్య' అంటే అదే.

కాని నువ్వు ఆచరించవలసిన కర్మలన్నిటిని త్యజించమని అర్థం చేసుకోవటం అవివేకం. సాధనలో బ్రహ్మైక్యము పొందవలెనన్న ఆకాంక్ష దృఢమైనప్పుడు సద్గురుమూర్తి చేసిన ఉపదేశ వాక్యము తత్త్వమసి అవగాహనకు వస్తుంది. నానత్వం నశిస్తుంది. అంతటా వ్యాప్తమైవున్నది బ్రహ్మమే అని గ్రహిస్తాడు. దానికి సంకేతంగా అతను సకల జీవరాసులను ప్రేమిస్తాడు. సమస్త జీవులతో ప్రేమింపబడతాడు.

ఆ అనుభూతి పొందిన సాధకుడు స్వతంత్రుడు. పరజీవనం లేదు. అతడే సన్యాసి. ముక్తపురుషుడు. పూజ్యుడు. యోగి. పరమహంస. అవధూత.

## పెదనింద్రకొలను శాఖలో కార్యక్రమాలు

నవంబర్ 2016

14 సోమ : గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

24 గురు : శ్రీ గురు దశమి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

డిశంబర్ 2016

13 మంగ : పౌర్ణమి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

16 శుక్రవారం నుండి ధనుర్మాస ప్రారంభం. - నెలరోజులు ఉదయం 5గం.లకు శ్రీసద్గురుపాదపూజ; ; నగరసంకీర్తన. తిరుప్పావై; ముకుందమాల పారాయణ.

# డాంబికుడు

సేకరణ - మురళి

(వార్తాలాపము నుండి)

"పరమార్థ బుద్ధి రహితుడై ధ్యాన, పూజాదులు జనులు చూడటానికి మాత్రమే చేయువాడు డాంబికుడు" అని చెప్పబడతాడు.

భక్త తుకారామ్ "భక్తి సంబంధించిన బాహ్య చిహ్నములు ధరించి, భక్తులమని చెప్పుకోవటానికి తిప్పలు పడేవారు సర్వవిధముల వ్యభిచారులు. భగవంతునికి తన జీవభావమును సమర్పించటం భక్తికి అన్నిటికంటె ముఖ్యమైన తత్త్వం.

ఈ కపట భక్తులు విషయేచ్ఛాపరులై, దీనులై, ద్రవ్యోపార్జనకు ఏఏ పనులు చేసినా, అవన్నీ ప్రపంచ భారమును పెంచునవే. వారి అంతఃకరణలో భగవానుని యందు శ్రద్ధ ఉండదు. అశ్రద్ధ నాస్తికత్వము యొక్క ప్రధాన లక్షణము.

సమస్త విశ్వమును పాలించువాని యందు అచంచలమగు శ్రద్ధను కలిగియుండి వాని చరణములను విడువక శరణుపొందుటయే సార పదార్థము. ఈవిధంగా చేయని వాడు మరేవిధంగా చేసినా కూడా అది వ్యర్థము" అని చెప్పారు.

కొందరు ఎక్కువ నియమముతో సంధ్య, దేవతార్చన మొదలగునవి చేస్తారు. నిష్కామ కర్మముచే చిత్తశుద్ధి కలుగుతుంది. సకామకర్మచే స్వర్గాదులు లభిస్తాయి.

కాని దంభముతో చేసిన వారికి చిత్తశుద్ధి కలుగదు. స్వర్గాదులు లభించవు. భక్తిహీనుడికి ఆడంబరాలే నచ్చుతాయి. ప్రాపంచిక పదార్థాలే ఇష్టము. వీరికి పారమార్థిక విషయముల యందు ప్రేమ కలుగదు. కుక్క ఎదుట పంచామృత పాత్ర ఉంచినా దాని దృష్టి ఎముక ముక్క వైపుకే మరలుతుంది.

దంభము పోగొట్టుకోవటానికి పట్టుదల, పురుషార్థము కావలెను.

# అనిన్ద్యునిపై గణపతి విజయం

(గత సంచిక తరువాయి) - రావి శోభ

"ఆడది పరిహసించి పరాభవిస్తుందా? ఎప్పటికైనా ఈ అందగత్తెని చెరబట్టి పరాభవించకపోతే ............." 'అనిన్ద్యా!' అన్న తండ్రి పిలుపుతో ఆలోచనల నుంచి ఉలిక్కిపడుతూ తేరుకున్నాడు అనిన్ద్యుడు. "ఏమిటా పరధ్యానం?........... "మందలించాడు కుబేరుడు తగ్గుస్వరముతో. "క్షమించండి ............." అన్నాడు అనిన్ద్యుడు పూర్తిగా జాగృతుడవుతూ. కుబేరుడు మందహాసం చేసి, "ఆ సౌందర్యరాశి గంధర్వరాజు చిత్రాంగదుడి పుత్రిక 'చిత్రాంగి' ఆమెకు మరో గంధర్వ కుమారునితో వివాహం నిశ్చయమై పోయింది. అందుకే దేవి ఆశీస్సుల కోసం ఆ తండ్రి వెంట ఇక్కడకి వచ్చింది" అని వివరించి చెప్పాడు తగ్గుస్వరంతో కుబేరుడు.



ఆ మాట వినగానే అనిన్ద్యునిలో ఆవేశం కట్టలుతెచ్చుకుని వచ్చింది. పదిమందిలో నన్ను పరిహసించిన ఆ పడుచు పిల్లకు వివాహమా.....? తన పగ తీరుకుండానేనా......? కుమారుడి ఆంతర్యాన్ని గ్రహించిన కుబేరుడు "అదిగో అటుచూడు ...... జగన్మాత సమక్షంలో నురగలు తేలుతున్న ఒక సువర్ణపాత్ర కనిపిస్తోందే .... అదే జ్ఞానామృతం ...." అని చెప్పాడు. "ఏమిటీ అది జ్ఞానామృతమా... ?" అంటూ విస్మయంగా అటు చూశాడు అనిన్ద్యుడు. "అవును. అది జ్ఞానామృతం. అది ఒక చుక్క త్రాగినా చాలు. వారికి త్రిలోక జ్ఞానం లభిస్తుంది. అట్టివారు త్రిలోకపూజ్యులు అవుతారు" అని చెప్పాడు కుబేరుడు.

"త్రిలోక జ్ఞానం...... త్రిలోక పూజ్యుడు....." గొణిగాడు అనిన్ద్యుడు ఆశ్చర్యంగా. "అవును అట్టి గౌరవాన్ని పొందటానికే దేవతలూ, మహర్షులు తరుచూ దేవి సాన్నిధ్యానికి వస్తుంటారు. కాని ఇంతవరకూ ఆ జగన్మాత ఎవరినీ అనుగ్రహించలేదు. ఎవరికీ జ్ఞానామృతాన్ని ప్రసాదించ లేదు. ఆ అదృష్టవంతుడు ఎవరో! ఎక్కడ ఉన్నాడో!" అన్నాడు కుబేరుడు.

"అది జ్ఞానామృతం! దాన్ని సేవించినవారు త్రిలోకపూజ్యులు అవుతారు! అట్టి గౌరవం పొందినవాడికి త్రిలోకాలూ దాసోహమంటాయి! దాన్ని తాను సేవించి త్రిలోక పూజ్యుడైతే, ఆ గంధర్వ పుత్రిక తనకి దాసోహ మవుతుంది. ..... కానీ ..... ఆ విధంగా జరుగుతుందా? జరగదు .... ఇప్పటి వరకు జగన్మాత ఆ జ్ఞానామృతాన్ని ఒక్క బొట్టు కూడా ఎవరికీ పంచలేదు. మరి తనకు ఇస్తుందా? ఇవ్వదు...... కనుక పుట్టుకతోనే ఇంద్రజాల విద్యలు సహజసిద్ధంగా పొందిన అనింద్యుడు వెంటనే కామరూప విద్యతో 'మూషికం'గా మారి జరజరా పరిగెత్తుతూ పోయి చెంగున యెగిరి జ్ఞానామృతం ఉన్న సువర్ణపాత్ర అంచుమీద నిలిచాడు.

సరిగ్గా అదే సమయంలో ఆ గంధర్వ పుత్రిక చిత్రాంగి అతడు మూషికంగా మారి ఆ పాత్రపైకి బిరాబిరా పరుగెత్తి చేరడం గమనించి తక్షణం "ఒరేయ్ మూషికా! ... ఆగు! ... ఆగు!" అని అరిచింది ఆవేశంతో. అక్కడున్న దేవతలు, మహర్షులు అందరూ ఉలిక్కిపడ్డారు.

అంతలో మూషికుడు చప్పున జ్ఞానామృతంలోకి తలవంచి కొన్ని చుక్కలు ఆ అమృతాన్ని చప్పరించాడు. అది గమనించిన జగన్మాత ..."ఓరీ! మూషికుడా! జగన్మాతనైన నా సమక్షంలోనే అసుర బుద్ధితో, దొంగతనంగా, దుర్మార్గంగా జ్ఞానామృతాన్ని సేవిస్తావా? మూర్ఖుడా! నీ దురహంకారానికి తగిన ఫలితం అనుభవించు!! అసుర బుద్ధిగల నీవు 'మూషికాసురడ'వై అసుర జన్మనెత్తుతావు!!" అని పలికింది జగన్మాత ఆగ్రహంతో.

మూషికుడు జగన్మాతవైపు ధిక్కార పూర్వకంగా చూస్తూ "అసురడనై జన్మిస్తే మాత్రమేమి? నా అధికారాన్ని ఎవరు ఎదిరించ గలరు? మాతా! జ్ఞానామృతాన్ని సేవించాను. నాకు త్రిలోకజ్ఞానం సిద్ధిస్తుంది. నేను త్రిలోక పూజ్యుడనవుతాను" అన్నాడు అహంకారంతో.

"అవుతావు.... ఈ అమ్మని ధిక్కరించిన నువ్వు 'త్రిలోకజ్ఞానం' ఉండి కూడా 'జ్ఞానశూన్యుడ'వవుతావు. 'జ్ఞానామృతం' ద్వారా నీకు లభించిన 'త్రిలోకపూజ్యత' నిన్ను జయించినవారికి సిద్ధిస్తుంది. నీవు కేవలం అతనికి దాసుడవై చరిస్తావు" అని పలికింది.

-సశేషం

# శ్రీకృష్ణ కర్ణామృతము

- సుశీలా ప్రసాద

(గత సంచిక తరువాయి)

తృతీయాశ్వాసము 105 శ్లో॥ -

అఙుళ్యా కః కవాటం ప్రహరతి? కుటిలే మాధవః కిం వసన్తో?
నోచక్రీ, కిం కులాలో? నహి ధరణీధరః కిం ద్విజిహ్వః ఫణీన్ద్రః?
నాహం ఘోరాహి మర్దీ, కిమసి ఖగపతిః? నో హరిః కిం కపీన్ద్రః?
ఇత్యేవం గోప కన్యా ప్రతి వచనజితః పాతునశ్చక్రపాణిః ॥

తాత్పర్యము -



గోపిక - ఎవడు వ్రేలితో తలుపు తట్టుచున్నాడు?
కృష్ణ - మాధవుడను.
గోపిక - వసంతుడివా ఏమి?
కృష్ణ - కాదు. వసంతుడను కాదు. చక్రీ, చక్రము గలవాడను.
గోపిక - కులాలుడివా ఏమి? (కుమ్మరివాడివా?)
కృష్ణ - కాదు. ధరణీధరుడిని.
గోపిక - భూమిని ధరించినవాడవైతే, రెండు నాలుకలుగల సర్పరాజైన శేషుడివా ఏమి?
కృష్ణ - కాదు. భయంకరమైన పామును మర్ధించినవాడను.
గోపిక - అయితే పక్షిరాజయైన గరుత్మంతుడివా?
కృష్ణ - కాదు హరిని.
గోపిక - వానర రాజువా ఏమి?

.............................. ఇట్లు గోప కన్నియ్య యొక్క బదులు మాటలచేత ఓడిపోయిన చక్రము హస్తము నందు గల చక్రపాణి మిమ్ములను రక్షించుగాక!!

శరదృతువు వచ్చింది. విమల జ్ఞాన వశాన జీవనములు విడిచి, ముక్తులైన పురుష రత్నములవలె మిన్ను విడిచి, వాయు వశాన చెదరి పోయే మేఘాలు, విజ్ఞాన దీప విలసితమైన యోగి పుంగవుల హృదయాల లాగ శుభ్రమైన ఆకాశము నిర్మేఘమై, నిర్మలమై, నిండు చంద్రుని పండు వెన్నెలలు భూమినంతటనూ నిండాయి.

వర్షఋతువులో కురిసిన వానల వలన కొలనులోను, సరస్సుల లోని నీరు బురదమయం కాగా, వర్షాలు తగ్గి యీ ఋతువులో కొలనులోను నీరు సరస్సులోని నీరు కలవతేరి తేటగా సచ్ఛంగా అయ్యాయి.

అటువంటి ఒక రాత్రి యదుకుల నాధుడుతన వేణువుతో బ్రహ్మ గాంధర్వగీతం పూరించేసరికి, ఆ మధురగానం వీనుల విందుగా విన్న గోపకాంతలు ఒకరినొకరు 'ఓ గోపికా! ఓహో! గోపికా! నంద గోపబాలుని సన్నిధికి రారే! చల్లని సంధ్యాకాలమే వెన్నెలు విరిసే సమయమయ్యే! పిల్లన గ్రోవితో పిలువగ ఉల్లము పొంగేనే!' అనుకుంటూ గుంపులు గుంపులుగా గుమిగూడి బృందావనానికి పరుగులు తీశారు.

త్రిభంగిగా నిలిచి రసరాజ్య చక్రవర్తి అయిన మురళీ మోహనుడు వారందరకి దర్శనం యిచ్చేసరికి 'కన్నయ్యా! ఈ రోజు మాకు ఏం వరం ఇవ్వబోతున్నావయ్యా?' అన్నారు.

" ఈ చల్లని వెన్నెలలో యమునా నదీ తీరాన ఉన్న యిసుక తిన్నెలు ఎలాగ మెరుస్తున్నాయో చూడండి. స్వచ్ఛమైన ప్రకాశం ప్రసరించేసరికి నల్లని యిసుకకి మెరుపు వచ్చింది. మరి పరమాత్మ ప్రకాశం అలాగ మీరు హృదయాలలో నింపుకుని, తేజోవంతులై, నా సన్నిధిలో ఆత్మజ్ఞాన ప్రకాశం పొందాలని నా కోరిక. శుద్ధమైన మనస్సుతో బుద్ధి బలాన్ని ఉపయోగించి ఇప్పుడు దాగుడుమూతల ఆటలో నన్ను కనుక్కోండి!" అంటూ క్షణంలో మామిడిచెట్టు వెనక్కి పారిపోయాడు.

వారందరూ మామిడిచెట్టు చుట్టుముట్టి వెదికితే, కన్నయ్య ఆ ప్రక్కనే వున్న పొన్నచెట్టు మీద నుంచి దిగుతూ కనిపించాడు. "ఇదిగో! ఈ పొన్నచెట్టు నన్ను పిలిచింది. పాపం! పిలవగానే రావటం నా లక్షణం కదా? అయినా మీరు వచ్చేసరికి నేను మామిడిచెట్టు కొమ్మల మీద లేనని ఆలోచించారు. సరే. ఈసారి చూడండి పొగడచెట్టు వైపు వెడుతున్నారు. రండి అందరూ నన్ను అందుకోండి" అంటూ పరుగులు తీశాడు. అంతా అటు వెళ్ళేసరికి ఆ ప్రక్కనే ఉన్న పారిజాతం చెట్టు వాళ్ళందరి తలల మీద పారిజాతం పూలు జలజలా రాల్చింది.

- సశేషం

# దేవుడు - దర్జీ

- పి. విష్ణుమూర్తి

వంగదేశాన్ని కృష్ణకాంతుడనే రాజు పరిపాలన చేసేవాడు. అతని దగ్గర విష్ణుచిత్తుడనే ఆస్థాన విదూషకుడుండేవాడు. ఒకరోజున పారశీ దేశం నుంచి మహమ్మదీయుడొకడు కృష్ణకాంతుడి సభకు వచ్చి "మహారాజా! నా పేరు ముల్లాజి. నేను అన్ని మత గ్రంథాలను చదివాను. నాకు రామాయణ మహాభారతాలు కూడా క్షుణ్ణంగా తెలుసు. మీ హిందువుల దేవుళ్ళ కంటె, మా అల్లా గొప్పవాడని నిరూపించగలను. మీ సభలోని పండితులు నాతో వాదించవచ్చు" అన్నాడు. కృష్ణకాంతుని సభలో వున్న పండితులకు మహమ్మదీయ గ్రంథమైన 'ఖురాను' సంగతి బొత్తిగా తెలియక ఒకరి మొఖాలు ఒకరు చూస్తూ ఉండిపోయారు.

అంతలో విష్ణుచిత్తుడు లేచి ముల్లాజీని నఖశిఖ పర్యంతం ఒకసారి చూశాడు. అతను పొడవాటి అంగీని ధరించి వున్నాడు. ఆ అంగీ మెడ దగ్గర నుంచి పాదాల వరకు వెళ్ళాడుతున్నది. "ముల్లాజీ! దేవుళ్ళ సంగతికేంగానీ, మీరు తొడుకున్న అంగీ చాలా బాగున్నది. ఇటువంటి వస్త్రం మా వంగదేశంలో మచ్చుకైనా దొరకదు" అన్నాడు. ఆ మాటలకు ముల్లాజీ పొంగిపోయి, "ఈ వస్త్రాన్ని మఖ్మల్ అంటారు. ఇది మా దేశంలో విస్తారంగా దొరుకుతుంది" అన్నాడు గర్వంగా. "చక్కగా ఉంది. దీన్ని మేరే కుట్టుకున్నారా?" అని అడిగాడు. "నేనేం బట్టలు కుట్టుకునే దర్జీననుకున్నావా? ఏమిటా ప్రశ్నలు?" అన్నాడు ముల్లాజీ కోపంగా. "పోనీ! ఈ అంగీకి ఎంత గుడ్డ పట్టిందో కుట్టడానికి ఖచ్చితంగా చెప్పగలరా?" అన్నాడు విష్ణుచిత్తుడు. "ఇది కుట్టించి సంవత్సరం అయింది. అప్పుడు ఎంత వస్త్రం కొన్నానో ఇప్పుడు గుర్తుంటుందా? మీకు అంతగా కొలతలు కావాలంటే పారశీ దేశం వెళ్ళి మా దర్జీని అడగండి చెబుతాడు" అన్నాడు చిరాకుగా.

అప్పుడు విష్ణుచిత్తుడు ఇలా అన్నాడు ............ "సంవత్సరం క్రితం కుట్టించుకున్న మీ అంగీకి ఎంత గుడ్డ పట్టిందో తెలియదు కానీ, అనాదిగా వుంటున్న భగవంతుడి గురించి మీకు తెలుసునని చెబుతున్నారు. ఇదెలా నమ్మటం ముల్లాజీ? దైవం అనే పదార్థం కాలానికి అతీతమైనదనీ, చావు పుట్టుకలు లేనిదీ, అనాదిగా ఉంటున్నదనీ మీకు తెలియదా? అటువంటి పరమాత్మ గురించి వాదించగలరా?" అని ప్రశ్నించేసరికి ముల్లాజీ విష్ణుచిత్తుడికి నమస్కరించి, తన తప్పు తెలిసికొని లేచి బయటకు వెళ్ళిపోయాడు.

## శ్రీశ్రీశ్రీ హనుమత్ కాశీ వర ప్రసాద బాబూజీ మహరాజ్‌వారి
## 28వవార్షిక
## పుణ్యారాధన సప్తాహ మహోత్సవాలు

17-11-16 నుండి 23-11-16 వరకు ప్రతి రోజు ..................

1. ఉదయం 6-15ని॥లకు పాదుకా ప్రదక్షిణ

2. 8 గం.లకు శ్రీ గురుచరిత్ర ప్రవచనము

3. మధ్యాహ్నం 2 గం.లకు శ్రీ సద్గురుదేవుల లక్షనామార్చన

17-11-16 ఉదయం 8-19 ని॥లకు అంకురార్పణ.

రాత్రి 7గం.లకు శ్రీ సద్గురుదేవుల పుణ్యారాధన.

21-11-16 రాత్రి 7 గం.లకు ఊంజలసేవ.

22-11-16 రాత్రి 7గం.లకు తెప్పోత్సవం.

23-11-16 శ్రీగురుదశమి. -

ఉదయం 7 గం.లకు సామూహిక శ్రీ సద్గురు పాదపూజలు.

10 గం.లకు శ్రీసద్గురు పాదపూజ.

రాత్రి 7 గం.లకు శ్రీసద్గురుదేవుల పుణ్యారాధన.

24-11-16 తె.జా. 3గం.లకు శ్రీసద్గురుదేవులకు మహాభిషేకము;
పూర్ణాహుతి; దీక్షా విరమణ.

పూర్తి వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు -

0863- 2293564; సెల్ - 93983 34345; 93465 35357

# జమదగ్నిమహర్షి

(గత సంచిక తరువాయి) - రమణ ప్రసాద్

కార్తవీర్యార్జునుని కొడుకులు తన తండ్రి మరణానికి జమదగ్నియే కారణమని జమదగ్నిని చంపారు. రేణుకాదేవి,"పరశురామా! వచ్చి నీ తండ్రిని రక్షించు! రక్షించు !" అని ఇరవైఒక్క సార్లు కేక వేసింది. తీర్థయాత్రనుండి తిరిగి వచ్చిన పరశురాముడు తన తండ్రి మరణానికి విచారించి, ఇరవైఒక్క సార్లు తన తండ్రిని చంపినవారినే కాక క్షత్రియులందరినీ వధించి వారి రక్తంతో పితృ తర్పణం చేశాడు. అట్టి పుత్త్రవెూత్తముడైన పితృఋణ విమోచకుడైన పుత్రరత్నాన్ని కన్న జమదగ్ని అదృష్ట విశేషాన్ని ఎంత కొనియాడినా తక్కువే!



ఒకసారి పితృ కార్యార్థియై జమదగ్ని ఆవుపాలను స్వయంగా పితికి ఒకచోట ఉంచగా, అతని సహనాన్ని పరిక్షించగా వచ్చిన క్రోధాదిదేవత ఆ పాలను ఒలకబోసినా, జమదగ్ని కోపింపలేదు. క్రోధాధిదేవత,"భృగు వంశజులు మహా కోపము కలవారని విని మిమ్ములను పరీక్షించితిని. ఇప్పుడు అది అసత్యమని తెలిసింది. నన్ను క్షమించండి" అని ప్రార్థింపగా, ఆ దేవతను విడిచిపెట్టాడు. ఆ రాత్రి జమదగ్ని పితృదేవతలు అతని కలలోకి వచ్చి, "వత్సా! నువ్వు చాలా దోషం చేశావు. మా పూజకు వైకల్యం చేసినా ఊరుకున్నావు. ఇది శాంతం అనిపించుకోదు. నీవు చేసిన దోషానికి నువ్వు ముంగిసగా పుట్టుమ'ని శాపం ఇచ్చారు. జమదగ్ని శాప విమోచనాన్ని కోరగా," నాయనా! మాకు నీపై క్రోధం లేదు. ఎంతటివాడికైనా కర్మ ఫలం అనుభవింపక తప్పదు. ఎప్పుడు విప్ర సమూహము కొనియాడిన మహాధర్మాన్ని అధిక్షేపిస్తావో, అప్పుడు నీకు శాప విముక్తి తలుగుతుంది" అని అంతర్థానమైయ్యారు. ఆ శాపం మూలంగా ముంగిసగా పుట్టిన జమదగ్ని, ధర్మరాజు చేసిన అశ్వమేధయాగ సమయంలో సక్తుప్రస్థుని ఉదాహరణగా తీసికొని ధర్మజుని అశ్వమేధాన్ని అధిక్షేపించి శాప విముక్తుడై జన్మ రాహిత్యాన్ని

పొందాడు. ఈ విధంగా జమదగ్ని మహర్షి మహా ప్రశాంతుడై, అరిషడ్వర్గాలను జయించి ఆత్మానంద సింహాసనాధిష్ఠితుడై సప్తఋషులలో ఒకడుగా ప్రకాశిస్తున్నాడు.

# హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**నవంబర్ 2016**

03 గురు : నాగుల చవితి, సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

10 గురు - చిలుక ఏకాదశి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

11 శుక్ర: క్షీరాబ్ధి ద్వాదశి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

14 సోమ : గురుపూర్ణిమ, గురునానక్ జయంతి, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

17 నుండి 24 వరకు శ్రీసద్గురుదేవుల పుణ్యఆరాధనామహోత్సవాలు

17 గురు - శ్రీసద్గురుదేవుల ఆరాధన ప్రారంభం. సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

24 గురు : శ్రీ గురుదశమి, సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

డిశంబర్ 2016

03 శని - శ్రీసద్గురుదేవులు స్వస్వరూపలయం పొందిన రోజు. సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

.05 సోమ : సుబ్రహ్మణ్య షష్ఠి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

13 మంగ : పౌర్ణమి, సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

.25 ఆది : క్రిస్మస్ - ఉదయం 11గం. సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

# సమర్థ సద్గురునాథుని దివ్య చరిత్ర

(గత సంచిక తరువాయి) - విజయేశ్వరానంద ప్రసాద్

## కవిగారు - పోతునూరు

ఆ తరువాత, ఒకరోజు కవిగారు నిద్రపోతుండగా, అర్థరాత్రి ఒంటిగంటకు శ్రీబాబు వారి వద్దకు వచ్చి కూర్చొని "మీరు వెళ్ళి కాళ్ళు చేతులు కడుగుకొని, నోరుశుభ్రం చేసుకొని రండి" అన్నారు. కవిగారు మారు మాట్లడకుండా అలాచేసి వచ్చారు. అప్పుడు శ్రీబాబు కవిగారికి శ్రీరామతారక మంత్రోపదేశం చేసి, "మీ జీవితాంతము దానిని అనుష్ఠించుకోండి" అని ఆదేశించి వెళ్ళి పోయారు.



వెంటనే కవిగారు లేచి చూస్తే శ్రీ బాబు కనిపించలేదు. తలుపులు గడియలు తీసి, ఇంట్లోను, బయటా ఎక్కడ వెదికినా శ్రీబాబు కనబడలేదు. 'ఇది కలా, నిజమా? శ్రీ బాబు ఎలా వచ్చారు?'అనుకుంటూ, ఆశ్చర్యానందాలతో కవిగారు ఇంట్లో వాళ్ళందరిని లేపి ఈ విషయం చెప్పారు. "వేసిన తులపులు వేసినట్లే ఉండగా, మూడోకంటివాడికి తెలియకుండా, శ్రీబాబు అలా వచ్చి అనుగ్రహాన్ని వర్షించి వెళ్ళిపోవటం, మన యెడల వారి అవ్యాజకరుణకు, వారి సర్వాంతర్యామిత్వానికి తిరుగులేని నిదర్శనం" అని ఆనందంగా తెల్లవార్లూ శ్రీబాబును వాళ్ళందరూ స్మరించుకున్నారు.

మరునాడు శ్రీబాబు కవిగారితో మాట్లాడుతూ "రాత్రి చెప్పిన మంత్రం శ్రద్ధగా సాధన చేసుకోండి" అని చెప్పినప్పుడు, కవిగారికి తాము పొందినది యదార్థమైన అనుభవమేగాని, స్వప్నానుభవం కాదని రూఢి అయింది. జగన్మాత దివ్యకటాక్షము యిలా శ్రీబాబు రూపంలో తమకు లభించినందుకు ఉప్పొంగిపోతూ కవిగారు శ్రీహనుమత్కాళీ ప్రసాదాష్టకము వ్రాశారు.

ఆ మహదానందాతిరేకంలోనే కవిగారు "నాణెంపు రామాయణ గ్రంథ రాజమున్, వ్రాయించెనొక బోయవాని చేత.....రాముడవు

కృష్ణుడవును సర్వమ్ము నీవె। వేషమును మార్చితిని మమ్ము మోసగింప”

“అట్లు కౌసల్య గర్భమందవతరించి, చేసినటు చేయడని నొక్కి చెప్పినావు। తిరిగి జనియించి దేవకీ దేవికీవు। చెప్పినటు చేయుడని నచ్చ జెప్పినావు। ఎచట జన్మించినాడవో - యెరుగగాని। చేసినటు, చెప్పినటుగూడ చేయలేని। పామరుల నెల్ల నుద్ధరింపందలంచి। సంస్కరింప బూనితివి ప్రసాదబాబు॥” అని,

“ఆత్మసాక్షాత్కార మందించె మారుతి...పండిన ముముక్షుమూర్తి, పుంభావకాళి, సద్గురుండాతనికి నమస్కార శతము। అని,

“హృదయసింహాసనాధీశ్వరుండీ బాబు.... ప్రాణికోటికి చెందినవాడు బాబు ।మనము వేరుగామెపుడు బాబునకు గాన। నిర్భయులము, లోలోన సందేహములను। వీడి తిరుగాడు డధ్యాత్మ వీధులందు॥'' అని యిలా తమ గురుదేవులైన శ్రీబాబును వర్ణించుకున్నారు.

అలా పండితులను కూడ “మేమెంత పామరులము!”అని గుర్తింపజేసే ఆత్మవిద్యా పండితులైన శ్రీబాబు, భక్తులందరితో కలిసి ఆటలాడుతూ పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ, చేయిస్తూ ఉంటే, ఆ భక్తులు “సంతత శ్రీ సద్గురు సన్నధిన్ మరచిరేతద్విశ్వమున్” - అలా మైమరపించిన మరపురాని మధురమూర్తి శ్రీబాబు.

కవిగారితో పులి, మేక ఆడినట్లే, ఇతర భక్తులతో కూడ విరామ సమయములలో దాడి, గవ్వలు, అష్టాచమ్మా, వామన గుంటలు, వైకుంఠపాళి ఇలా రకరకాల ఆటలు ఆడుతూ , అతి చాకచక్యంతో నిమిషాలలో ఎవరినైనా ఓడించేవారు. “దాడి” ఆటలోని పరమార్థాన్ని వివరిస్తూ “మానవుడు ఎప్పుడు ఏమరుపాటులో ఉంటాడా అని, తన సైన్యమైన యింద్రియాలతో , మనస్సు అతనిపై దాడి చేయటానికి సిద్ధంగా ఉంటుంది. ఏమాత్రం ఏమరినా, బిళ్ళ బీటుగా బోర్లపడేసి మట్టికలిపిస్తుంది. అనుక్షణం అప్రమత్తంగా ఉండి లక్ష్యం మీద చెదరని దృష్టి నిలిపినపుడే గెలుపు సాధ్యమౌతుంది”. అని చెప్పేవారు.

- సశేషం

విష్ణు కథలు

-గత సంచిక తరువాయి

# సూరదాస్

- రమణ ప్రసాద్

ఎదురుగా కృష్ణుడు తననే చూస్తున్నాడు. ఇంతలో ఒక ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది. సూరదాస్ చుట్టూ చూస్తున్నాడు. తాను బృందావనంలో ఉన్నాడు. గోప గోపికలు ఆనందంగా ఆడుతున్నారు, పాడుతున్నారు. వారి నడుమ శ్రీకృష్ణుడు మురళి వాయిస్తున్నాడు. అరె! తనలో ఎక్కడలేని జవసత్వాలు వచ్చాయి. తను కూడా వారి నడుమ నాట్యం చేస్తున్నాడు. ఇంకొక ఆశ్చర్యకరమైనది ఏమిటంటే అతని బట్టతల మీద నల్లని కేశపాశాలు మొలిచాయి.



నెమలి పింఛం అతని కేశముల ముడిలో నాట్యం చేస్తుంది. ఆశ్చర్యం తలమునకలు అవుతుండగా "ఏమిటి? నేను ఎక్కడ ఉన్నాను?" అనుకునే సరికి "తాతా! నేను శ్యామ సుందరుడిని. నీకు నేత్రాలను ఇచ్చాను. అన్నీ చూస్తున్నావుగా. నన్ను చూస్తున్నావుగా. ఈ నేత్రాలతో నువ్వు ఇక అన్నీ చూడవచ్చు" అన్నాడు.

సూరదాసు శ్యామ సుందరుని కనులారా దర్శించి "ప్రభూ! నిన్ను చూసిన నయనాలతో ఈ ప్రపంచాన్ని చూడలేను. చూడను. నా నేత్రాలను తీసుకొని జ్ఞాననేత్రాలతో నిన్ను సదా దర్శించే అనుగ్రహాన్ని ప్రసాదించు ప్రభూ!" అని వేడుకున్నాడు.

" 'తథాస్తు!' అన్నాడు శ్యామసుందరుడు."

శ్రీబాబు ఇంకా వివరిస్తూ "అక్కడ వైకుంఠంలో లక్ష్మీదేవి కలవరపడుతోంది. ఇన్నాళ్ళు హరి ఎక్కడికి వెళ్ళాడో? అని. భక్త జనాశ్రిత వరదుడు అని తెలిసినా ఆయన అంతు తెలియక, దివ్యదృష్టితో

గ్రహించినదై హరి ఉన్న చోటుకి వచ్చి "ప్రభూ! వైకుంఠానికి దయచేసి నన్ను అనుగ్రహించండి" అన్నది లక్ష్మీదేవి. హరి "నాకు ఇక్కడ వైకుంఠం కన్నా ఆనందంగా ఉంది. సూరదాసు చేసే గాన మాధుర్యంలో మైమరచి పోతున్నాను" అని జవాబు ఇచ్చాడు." అన్నారు శ్రీ బాబూజీ మహారాజ్ వారు.

ఇంతటి సుందరమైన వర్ణన చేసి, శ్రీ బాబూజీ మహరాజ్ తామే శ్యామసుందరుడుగా భక్తులనందరినీ అలరిస్తూ ఉంటే, అక్కడ ఉన్నప్రతి భక్తుడూ ఒక సూరదాస్‌గా మారి బృందావనంలో ఆ లేగ దూడల మధ్య, ఆ గోపగోపికల మధ్య తాము కూడ నాట్యం చేస్తూ శ్యామసుందరుని దర్శిస్తూ మైమరచి పోయారు. అట్టి దివ్యానుభూతిని భక్తులందరికీ కలిగించారు శ్రీ బాబూజీ మహరాజ్.

గురుబిన ఐసో కౌన్ కరే।

అట్టి అనుభూతిని ప్రసాదించటం శ్యామసుందర గురునికే సాధ్యం.

సూరదాస్‌ను గురించి ఇంకొక ఉదంతం ఉన్నది. అవంతికా నగరాన్ని పాలించే రాజు గారు సూరదాసు గాన మాధుర్యాన్ని గురించి విని సూరదాసును సగౌరవంగా తమ సన్నిధికి రప్పించుకొని గానం చేయమని ప్రార్థించాడు. సూరదాసు రాజుగారి విన్నపాన్ని ఆమోదించి గానాలాపన చేస్తుంటే ఆ దివ్య గానానికి రాజు పరవశుడై ఆనంద బాష్పాలు కార్చాడు. సభలోనివారంతా భక్తి పారవశ్యాన్ని పొందారు. సూరదాసు చేసింది సామాన్య గానం కాదు. తన ఆరాధ్యదైవమైన శ్యామ సుందరుని దర్శనానికై సూరదాసు పొందే తపన సుధామయగానమై అక్కడ వెల్లి విరిసింది. రాజుగారు సూరదాసుని ఆలింగనం చేసుకొని సత్కరించాడు.

- సశేషం

---

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL